జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 140 | హైదరాబాద్, ఆగష్టు 03 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# దేశం మార్పు కోరుకుంటోంది..

## ఇండియా, ఎన్డీఏ కూటమిలో మేం లేం..

## కొల్హాపూర్ మీడియా సమావేశంలో కేసీఆర్



కొల్హాపూర్, ఆగస్టు 2: కేంద్రంపై అవిశ్వాస తీర్మానం, ఢిల్లీ సర్వీసెస్ ఆర్డినెన్స్ బిల్లు.. దీంతో ఢిల్లీ రాజకీయాలు గరం గరంగా మారాయి. ఓ వైపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. మరోవైపు విపక్షాల కూటమి ఇండియా.. ఎవరికి వారు పదునైన వ్యూహాలతో దూకుడు పెంచాయి. ఇప్పటివరకు ఎలాంటి కూటమిలో లేని బీఆర్ఎస్ సైతం కేంద్ర ప్రభుత్వం తీరుపై మొదటినుంచి వ్యతిరేక స్వరం వినిపిస్తోంది. ఈ మేరకు పార్లమెంట్ ఉభయ సభల్లో సైతం కేంద్ర ప్రభుత్వంపై దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో కేంద్రంపై అవిశ్వాస తీర్మానంపై అనుకూలంగా, ఢిల్లీ సర్వీసెస్ ఆర్డినెన్స్ బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు చేస్తున్న ప్రయత్నాల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) చీఫ్ కే చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ.. ప్రతిపక్ష కూటమి ఇండియా , బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్.. రెండింటితో లేదని పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రకటించారు. బుధవారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మీడియాతో మాట్లాడిన కేసీఆర్.. బీఆర్ఎస్ ఒక్కటే కాదని, తమకు భాగస్వాములు సైతం ఉన్నారంటూ పేర్కొన్నారు. మహా ప్రతిపక్ష కూటమి- ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా), కాంగ్రెస్‌పై తెలంగాణ సీఎం పలు సంచలన వ్యాఖ్యలు చేశారు.. "ఏమిటి ఈ ఇండియా..? వారు (కాంగ్రెస్) దేశాన్ని 50 ఏళ్లకు పైగా పాలించారు.. దేశంలో ఎటువంటి మార్పు తీసుకురాలేకపోయారు. దేశం మార్పు కోసం పిలుపునిస్తోంది.." అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని.. దేశంలోని రాజకీయ పరిణామాలతో సీఎం కేసీఆర్.. ప్రతిపక్ష కూటమికి, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఎకి మద్దతు ఇవ్వడం లేదు. అంతకుముందు విపక్ష పార్టీలను ఐక్యం చేసే ప్రయత్నాలలో భాగంగా గత సంవత్సరం ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ (ఎస్‌పి) అధినేత అఖిలేష్ యాదవ్‌ను కలిశారు. అంతేకాకుండా.. పలువురు సీఎంలు, పలు పార్టీల నాయకులతో కూడా వరుసగా భేటీ అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కేసీఆర్.. రెండు కూటములకు దూరంగా ఉండి.. తటస్థ వైఖరిని అవలంభిస్తున్నారు.

# రైతు రుణమాఫీ పూర్తి చేయాలి: కేసీఆర్



హైదరాబాద్: రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని నేటి నుంచి పున: ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. తెలంగాణ రైతాంగ సంక్షేమం వ్యవసాయాభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఎన్నికష్టాలొచ్చినా రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి వుంటామని సిఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కేంద్రం తీసుకున్న నోట్లరద్దు నిర్ణయం వల్ల ఏర్పడిన మందగమనం, కరోనా వల్ల సంభవించిన ఆర్థిక సమస్యలు, ఎఫ్ఆర్బీఎం నిధులను విడుదలచేయకుండా కేంద్రం, తెలంగాణ పట్ల అనుసరించిన కక్షపూరిత చర్యలు తదితర కారణాల వల్ల ఆర్థికలోటుతో ఇన్నాల్లు కొంత ఆలస్యమైందని సిఎం కేసీఆర్ తెలిపారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుకున్ననేపథ్యంలో, రాష్ట్రంలో రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని పున: ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రగతి భవన్ లో బుధవారం నాడు సిఎం కేసీఆర్ గారు ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, సిఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్ కుమార్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. " ఇచ్చిన మాట ప్రకారం, రైతు రుణమాఫీ కార్యక్రమం కొనసాగించినం. కరోనా వంటి అనుకోని ఉపద్రవాల వల్ల., కేంద్రం ప్రభుత్వం ఎఫ్ఆర్బిఎం నిధుల్లో ఏకపక్షంగా కోత విధించడం, తెలంగాణ కు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో కక్షపూరితంగా వ్యవహరించడం వల్ల రైతు రుణమాఫీ కార్యక్రమంలో కొంతకాలం పాటు జాప్యం జరిగింది. రైతులకు అందిచాల్సిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ సాగునీరు వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో నిరాఘటంగా కొనసాగిస్తూనే వస్తున్నది. మీము ఇప్పటికే చెప్పినట్టు ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ఆరునూరయినా రైతుల సంక్షేమాన్ని వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించే ప్రసక్తేలేదు. పైగా వ్యవసాయాభివృద్ధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు వంటి ఆదర్శవంతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నాం. తద్వారా రైతు సాధికారత సాధించే వరకు వారిని ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించే ప్రసక్తేలేదు." అని స్పష్టం చేశారు.

# వరల్డ్ కప్‌లో భారత్ - పాక్ మ్యాచ్ తేదీ మార్పు..!


### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఐసీసీ, పీసీబీ



ఢిల్లీ: ఈ ఏడాది అక్టోబర్‌లో భారత్ వేదిక ప్రపంచకప్ జరుగనున్నది. కీలకమైన భారత్-పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లో అక్టోబర్ 14న నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. దీనికి ఐసీసీతో పాటు పాక్ బోర్డు సైతం అంగీకారం తెలిపింది. వాస్తవానికి రెండు జట్ల మధ్య మ్యాచ్ 15న జరగాల్సి ఉంది. అయితే, అదేరోజు శనరన్నవరాత్రి వేడుకలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్‌ను 14న నిర్వహించాలని బీసీసీఐని పోలీసులు కోరారు. వేడుకల నేపథ్యంలో బందోబస్తు కల్పించడం కష్టమని, ఆ రోజు బలగాలు బిజీగా ఉంటాయని పేర్కొనగా.. బీసీసీఐ సానుకూలంగా స్పందించింది. వరల్డ్ కప్‌లో పలు మ్యాచులు జరిగే తేదీలు మారిన నేపథ్యంలో ఐసీసీ త్వరలోనే తాజాగా షెడ్యూల్ జారీ చేస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే మరికొన్ని జట్లకు సంబంధించి మ్యాచ్‌ల తేదీల్లోనే మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

# ఎల్బీనగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం..

### జీవో 118 కింద పట్టాలు పంపిణీ చేసిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్: ఎల్బీనగర్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటిస్తున్నారు. జీవో 118 కింద రెగ్యులరైజ్ చేసిన పట్టాలను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాల రెగ్యులరైజేషన్‌లో ఎమ్మెల్యే దేవిరెడ్డి కృషి ఎంతో ఉందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో జీవో నెం.58, 59 కింద లక్ష పైచిలుకు కుటుంబాలకు పట్టాలు వస్తేనే ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే 11 వేల పైచిలుకు పట్టాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎల్బీనగర్, మేడ్చల్, రాజేంద్ర నగర్, కార్వాన్, నాంపల్లి, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లోని 44 కాలనీల్లో భూములకు సంబంధించి వివాదాలున్నాయి. (మిగతా 2లో..)

# కమలం గూటిలో జయసుధ

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తరుణ్ చుగ్



న్యూఢిల్లీ : తెలంగాణలో బీజేపీలో చేరికలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పలువురు నేతలు కాషాయ కండువా కప్పుకున్నారు. తాజాగా ప్రముఖ సినీ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీలో చేరిపోయారు.. ఈ ఉదయం ఢిల్లీకి చేరుకున్న ఆమె నేటి సాయంత్రం బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో కషాయ తీర్థం తీసుకున్నారు..ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జ్ తరుణ్ చుగ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి , జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ పాల్గొన్నారు.. కాగా, 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి జయసుధ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు కూడా ఆమె సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ టికెట్ ను ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. మరి బీజేపీ ఆమెకు టికెట్ ఇస్తుందా? లేదా పార్టీలో ఇతర బాధ్యతలను అప్పగిస్తుందా? అనే విషయం వేచి చూడాలి.

# సామరస్య ప్రకటనలోకవైపు.. ఆధిపత్య పోరు ఇంకోవైపు..



ఢిల్లీ: ఇండియా, చైనా మధ్య సత్సంబంధాల విషయంలో తరచూ విశ్లేషణలు మారుతూ వుంటాయి. ఒక్కో విశ్లేషణ మధ్య పరస్పర వైరుద్యాలు కూడా కనిపిస్తూ వుంటాయి. వాస్తవాధీన రేఖ మొదలుకొని చాలా అంశాలలో చైనా, ఇండియా మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. దాంతో ఇరు దేశాల రిలేషన్ విషయంలో భిన్నమైన సంకేతాలు తరచూ వెలువడుతూ వుంటాయి. ఇండియన్ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్, చైనా కమ్యూనిస్టు పార్టీ ఫారిన్ అఫైర్స్ కమిషన్ ప్రెసిడెంటు వాంగ్ యీ ఈ మధ్యనే సౌతాఫ్రికాలో భేటీ అయ్యారు. ఆ సందర్భంలో రెండు దేశాల రిలేషన్‌పై పరస్పర విరుద్ధ సంకేతాలే వెలువడ్డాయి. కరోనా కాలం అంటే 2020 నుంచి వాస్తవాధీన రేఖపై ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఘర్షణ వాతావరణం కొనసాగుతోంది. ఇది రెండు దేశాల మధ్య పరస్పర విశ్వాసాన్ని దెబ్బతీసిందని అజిత్ దోవల్ ఈ భేటీ సందర్భంగా వ్యాఖ్యానించారు. దానికి కౌంటరిచ్చిన వాంగ్ యీ తమ దేశం ఎవరి మీదా ఆధిపత్యం చలాయించాలనుకోవడం లేదని కామెంట్ చేశారు. కానీ చైనా చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అన్నది అందరికీ తెలిసిందే. గత సంవత్సరం నవంబరులో ఇండోనేసియాలోని బాలిలో జీ-20 సమావేశం జరిగింది. ఆ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ (మిగతా 2లో..)

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV
NEWS IS RIGHT

## సామరస్య ప్రకటనలొకవైపు.. ఆధిపత్య పోరు ఇంకోవైపు..

(మొదటి పేజీ తరువాయి)

ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణపై ఏకాభిప్రాయం వ్యక్తం చేశారని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. నేతలిద్దరూ ద్వైపాక్షిక సంబంధాలను స్థిరపరచాల్సిన ఆవశ్యకత గురించి మాట్లాడుకున్నారని మోదీ సర్కార్ కూడా ఉటంచింది. కానీ ఇలాంటి ప్రకటనలను పూర్తిగా విశ్వసించ లేము. ఎందుకంటే ఇరు దేశాల సరిహద్దులో ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే వున్నాయి. సరిహద్దు సమస్య తీవ్రత దృష్ట్యా రెండు దేశాల మధ్య సామరస్యత నెలకొంటుందన్న ఆశలు నీరుగారుతున్నాయి. మొన్నటి ఏప్రిల్ 23న ఇండియా, చైనా మిలిటరీ దళాల కోర్ కమాండర్ల చర్చల్లో సరిహద్దు నుంచి తన సేనలను ఉపసంహరించడానికి చైనా సుతరామూ అంగీకరించలేదు. ఆనాటి భేటీ తర్వాత జరగాల్సిన 19వ విడత చర్చలకు ఇంకా తేదీలే ఖరారు కాలేదు. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వాస్తవాధీన రేఖ వెంబడి సైనిక బంకర్లు, రాడార్, క్షిపణి, ఫిరంగి స్థావరాలను నిర్మిస్తూనే ఉంది. ఈ మధ్య మళ్ళీ కొత్తగా రహదారులు, హెలిపాడ్లు, వంతెనలు, ఇంటర్నెట్ తదితర కమ్యూనికేషన్ వసతులను నెలకొల్పుతోంది. సివిల్, మిలిటరీ ప్రయోజనాలు రెండింటికీ ఉపకరించే షియావోకాంగ్ గ్రామాలను బోర్డర్‌కు దగ్గరలో నిర్మిస్తోంది. ఇప్పటికే ఉన్న వైమానిక స్థావరాలను మరింత బలోపేతంచేసి, కొత్తగా మరో ఏడెనిమిది స్థావరాలను, హెలిపాడ్లను ఏర్పాటు చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉభయ దేశాల నేతలు, మంత్రులు షేక్ హ్యాండ్స్ ఇచ్చుకున్నంత మాత్రాన ఉద్రిక్తతలు తొలగి స్నేహం, సయోధ్య నెలకొంటాయని అనుకోలేము.

**రూపాయి బలోపేతానికి భారత్ కృషి**

బోర్డర్‌లో ఉద్రిక్తత సమసిపోనంత వరకు ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోవు. అసలు ఇండియా, చైనా సరిహద్దులను ఇంతవరకు కచ్చితంగా గుర్తించనే లేదని, బ్రిటిష్ వలస పాలకులు గీసిన మెక్‌మహాన్ రేఖే ఇప్పటికీ సరిహద్దుగా చలామణీ అవుతోందనే వాదన కూడా ఉంది. బోర్డర్ వివాదం ఒక కొలిక్కి రాకపోవడానికి ఇదే మూలకారణమని చాలా మంది అంతర్జాతీయ అంశాల విశ్లేషకులు అంటూ వుంటారు. గతంలో మెక్‌మహాన్ రేఖను సరిహద్దుగా అంగీకరించినందుకు బదులుగా అరుణాచల్ ప్రదేశ్‌ను తనకు వదలుకోవాలని చైనా భారత్‌కు కండీషన్ పెట్టిందన్న వాదన కూడా వుంది. చైనాలోని ఇతర రాష్ట్రాలకే కాకుండా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టుకు కూడా రవాణా అనుసంధానాన్ని అరుణాచల్‌ప్రదేశ్ గుండా నిర్మించాలన్నది చైనా ప్లాన్. అందుకే ఆ ప్రాంతం తనదేనంటూ మ్యాపులు ప్రచురిస్తూ ఉంటుంది. మనదేశం అరుణాచల్ ప్రదేశ్‌ను వదులుకోవడానికి ఏ మాత్రం సిద్ధంగా లేదు. మిలిటరీ పరంగా ఇండియా, చైనా మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నప్పటికీ.. ఆర్థికపరంగా, దౌత్యపరంగా మంచి సంబంధాలే కొనసాగుతూ వచ్చాయి. దౌత్య స్థాయిలో బ్రిక్స్, షాంఘై సహకార సంస్థ, జీ-20 వేదికల్లో భారత్, చైనా భాగస్వాములుగా ఉన్నాయి. ఈ వేదికల్లోనూ సరిహద్దు ఘర్షణల ప్రస్తావన వచ్చినట్లు రెండు ప్రభుత్వాల తాజా ప్రకటనలు సూచిస్తున్నాయి. చాలా ఏళ్ళపాటు చైనాయే భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండేది. 2021-22తో పోలిస్తే 2022-23లో భారత్-చైనా వాణిజ్యం తగ్గి, భారత్-అమెరికా వాణిజ్యం పెరిగింది. సరిహద్దు సమస్య పరిష్కారమైతే తప్ప చైనాతో వ్యాపార వృద్ధికి అవకాశమే లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చాలా సార్లు వ్యాఖ్యానించారు. ఇంకోవైపు ఇండియా, బ్రెజిల్, రష్యా, చైనాలతో ఏర్పడిన 'బ్రిక్స్' కూటమి %ొా% ఆగస్టు శిఖరాగ్ర సమావేశంలో డాలర్‌కు పోటీగా ఉమ్మడి కరెన్సీ మీద కసరత్తు చేస్తున్నాయని వార్తలొచ్చాయి. పరిణామాలు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఇండియా రూపాయి బలోపేతానికి తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తోంది. పలు దేశాలతో నేరుగా రూపాయల్లో వాణిజ్యం చేసుకునేందుకు, రూపే కార్డుల వినియోగానికి ప్రయత్నాలు చేస్తోంది. సగం గల్ఫ్ దేశాలు ఈ మేరకు ఇండియాతో ఒప్పందాలు కూడా చేసుకున్నాయి. ఈ అంశాన్ని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జైశంకర్ జులై నెలలోనే విస్పష్టంగా ప్రకటించారు కూడా. రష్యా కూడా ఇప్పటికిప్పుడు ఉమ్మడి కరెన్సీని తీసుకురావడం అంత తేలిక కాదని వ్యాఖ్యానించింది. తన సరిహద్దులో చైనా అతిక్రమణలు సమసిపోనంతవరకు భారత్ ఉమ్మడి కరెన్సీకి కలిసివచ్చే అవకాశం లేదు. బ్రిక్స్ ఉమ్మడి కరెన్సీ పరోక్షంగా బీజింగ్ ఆర్థిక ఆధిపత్యానికే తోడ్పడవచ్చు. దీన్ని నివారించడానికి భారత్, అమెరికాలు ఆర్థిక బంధాన్ని బలపరచుకుంటున్నాయి.

**ఆధిపత్య పోరులో దూకుడు**

హిమాలయాల్లో, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడుకు బ్రేక్ వేయడానికి ఇండియా, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలు 'క్వాడ్' కూటమిగా ఏర్పడ్డాయి. ఈ నాలుగు దేశాలు వ్యాపార, సైనిక, సాంకేతిక పరంగా సంబంధాలను బలపరచుకొంటున్నాయి. తేజస్ యుద్ధ విమానాల్లో అమర్చేందుకు అమెరికన్ జీఈ ఇంజిన్లను భారత్‌లోనే తయారు చేయడానికి ఇటీవల ఒప్పందం కుదిరింది. చైనా నుంచి అమెరికా, జపాన్‌లు తరలిస్తున్న పరిశ్రమల్లో కొన్ని భారత్‌కు రానున్నాయి. సెమీ కండక్టర్ల తయారీలో స్వావలంబన సాధనకు అమెరికా, తైవాన్, జపాన్‌లు భారత్‌కు తోడ్పడగలవు. ఏతావతా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోకుండా భారత్, చైనాలు ఆర్థిక, రాజకీయ బంధాలను బలోపేతం చేసుకోవడం సాధ్యం కాదు. ప్రపంచంలో మేటి శక్తులుగా ఎదగాలన్న లక్ష్యంతో పని చేస్తున్న ఇండియా, చైనా బోర్డర్ వివాదాలలో వెనక్కి తగ్గేందుకు ఏ మాత్రం సిద్దంగా లేవు. కాబట్టి, రెండు దేశాల మధ్య సరిహద్దు ఘర్షణలు సమీప భవిష్యత్తులో సమసిపోతాయనుకోవడం కచ్చితంగా భ్రమే అవుతుంది. చైనాకు దీటుగా సరిహద్దుల్లో రహదారులు, వంతెనల వంటి మౌలిక వసతుల నిర్మాణాన్ని మోదీ ప్రభుత్వం వేగవంతం చేసింది. 2014లో ఇందుకు 4 వేల కోట్ల డాలర్లు వెచ్చించిన ఇండియా ..ఇప్పుడు ఆ వ్యయాన్ని ఏకంగా 14 వేల కోట్ల డాలర్లకు పెంచిన విషయం ఇక్కడ ప్రస్తావనార్హం. పట్టు సడలని వ్యవహారాలతో రెండు దేశాలు తమతమ ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నాలు చేస్తూనే వున్నాయి. అయితే గతంలో చైనా పట్ల ఇండియా వైఖరి ఇపుడు పూర్తిగా మారిపోయిందనే చెప్పాలి. మరీ ముఖ్యంగా 2014 తర్వాత చైనాకు ధీటుగా ఎదగడానికి భారత్ భిన్న మార్గాలలో ప్రయత్నిస్తోంది. అందుకు చైనాను వ్యతిరేకించే పలు పాశ్చాత్య దేశాలతోపాటు చైనాతో సన్నిహితంగా వుండే రష్యా లాంటి అగ్ర దేశాలు కూడా ఇండియాకు సహకరిస్తున్నాయనే చెప్పాలి.

# రాజకీయ పార్టీల బీసీ వాదం

### టికెట్ కేటాయించేలా అధిష్ఠానాలపై ఒత్తిడి



మంచిర్యాల, ఆగస్టు 2 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీటు సాధించడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు బీసీ వాదం తెరమీదకు తీసుకువస్తున్నాయి. ఈ మేరకు జిల్లా కేంద్రంలో పలుమార్లు పార్టీల కతీతంగా బీసీ నాయకులు సమావేశాలు సైతం నిర్వహించారు. జిల్లాలో మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. వాటిలో బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాలు షెడ్యూల్డు కులాలకు రిజర్వుకాగా మంచిర్యాల జనరల్ కేటగిరి కింద ఉంది. పై రెండు నియోజక వర్గాల నుంచి అవకాశాలు లేకపోవడం, బీసీల సంఖ్య అధికంగా ఉండడంతో మంచిర్యాల నుంచి వెనుకబడ్డ కులస్తులు రాబోయే ఎన్నికల్లో ప్రాతినిథ్యం వహించాలనే పట్టుదలతో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ బీసీ వాదం తెరపైకి వచ్చింది. పలువురు బీసీ నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యంగా పాద యాత్రలు కూడా నిర్వహించారు. ప్రత్యేక కమిటీలు వేసుకుని బీసీలకే మద్దతు ఇవ్వాలంటూ తీర్మానాలు చేశారు. తీరా ఎన్నికల సమయం దగ్గరపడ్డ కొద్దీ ఎవరికివారే పట్టనట్లుగా ఉండడంతో బీసీ వాదం మరుగున పడింది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మరో సారి బీసీలు ఐక్యతారాగం చాటుతున్నారు. కాగా గతంలో మాదిరి గాడీలా పడకుండా కలిసికట్టుగా ఉండి టికెట్ సాధించుకోవాలనే పట్టుదలతో నాయకులు ఉన్నారు.

**70 ఏళ్లలో ఒకే ఒకరు..**

మంచిర్యాల నియోజకవర్గం గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ పరిధిలో లక్షెట్టిపేట పేరుతో ఉండేది. లక్షెట్టిపేట నియోజకవర్గం మొదటిసారిగా 1952లో ఏర్పడింది. అప్పటి నుంచి 2018 అసెంబ్లీ ఎన్నికల వరకు సుమారు 70 ఏళ్లలో ఒకే ఒకసారి బీసీ అభ్యర్థి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1952లో సోషలిస్టు పార్టీ తరుపున లక్షెట్టిపేట నియోజక వర్గానికి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కోదాటి రాయమల్లు ఎమ్మెల్యేలుగా ప్రాతిని?థ్యం వహించారు. అనంతరం 1957, 1962లో జీవీ పితాంబర్ రావు, 1967లో జేవీ నర్సింగరావు (ఉప ముఖ్యంత్రి పదవిని అలంకరించారు) ఎమ్మెల్యే గా ఎన్నికకాగా 1972లోనూ ఆయనే ప్రాతినిథ్యం వహించారు. 1978లో తొలిసారిగా జనతా పార్టీ తరుపున చుంచు లక్ష్మయ్య ఎమ్మె ల్యేగా గెలుపొందారు. ఈయన వెనుకబడ్డ కులానికి చెందిన వాడు కాగా నియోజక వర్గంలోనే బీసీ సామాజిక వర్గం నుంచి ఎన్నికైక ఏకైక వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచారు. అనంతరం 1983లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మురళీమనోహర్‌రావు, 1985 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున జీవీ సుధాకర్‌రావు గెలుపొందారు. 1989లోనూ ఆయనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1994లో టీడీపీ ప్రభంజనం కొనసాగిన సమయంలో గోనె హన్మంతరావు గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు గెలుపొందారు. 2004లోనూ దివాకర్‌రావే ఎన్నికకాగా 2009 లక్షెట్టిపేటకు బదులు మంచిర్యాల నియోజక వర్గంగా ఆవిర్భవించింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి (అప్పుడు టీఆర్ఎస్) నుంచి గడ్డం అరవిందరెడ్డి ఎమ్మె ల్యేగా గెలుపొందారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా అరవిందరెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీ నామా చేయగా 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో తిరిగి ఆయనే విజయం సాధించారు. అనంతరం 2014లో నడిపెల్లి దివాకర్ రావు కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. మళ్లీ 2018లోనూ దివాకర్‌రావు టీఆర్ఎస్ టికెట్‌పై మ్మెల్యేగా ఎన్నికయ్యారు.

**టీపీసీసీ ప్రకటనతో..**

రాబోయే ఎన్నికల్లో బీసీలకు 40 శాతం టిక్కెట్లు ఇస్తామని టీపీసీసీ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడంతో ఇతర పార్టీల్లోనూ అలజడి కనిపిస్తోంది. రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యంలో మంచిర్యాల నియోజక వర్గం కూడా ఉన్నదనే ప్రచారం జోరుగా జరుగుతుండడంతో ఇతర పార్టీల అధినేతలు సైతం ఈ విషయమై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల సీటును వెనుకబడ్డ కులస్తులకు కేటాయిస్తే తమకు కూడా తప్పని పరిస్థితులు ఎదురవుతాయనే భావనలో అధిష్ఠానాలు ఉన్నట్లు సమాచారం. ఇదే జరిగితే మంచిర్యాల నియోజక వర్గంలో ఈ సారి ఎన్నికల్లో బీసీలు పాగా వేయడం తథ్యం. దీంతో ఇప్పటి వరకు ప్రాతినిథ్యం వహించిన వారు, ఇప్పుడు ఆ ప్రయత్నాల్లో ఉన్న అగ్ర కులస్తులకు మొండి చేయి చూపే అవకాశాలు ఉన్నాయి. మూడు ప్రధాన పార్టీలయిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల నుంచి ప్రస్తుతం నియోజక వర్గంలో అగ్ర కులాలకు చెందిన నడిపెల్లి దివాక ర్‌రావు, పుస్కూరి రామ్మోహన్‌రావు, కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, వెరబెల్లి రఘునాథ రావులు ప్రజల మద్దతు కూడగట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ ఆయా పార్టీలు బీసీల వైపు మొగ్గు చూపితే వీరందరు నిరాశకు గురవక తప్పని దుస్థితి నెలకొంది.

**ప్రత్యేక కార్యాచరణ..**

ప్రస్తుతం అన్ని ప్రధాన పార్టీలకు చెందిన బీసీ నాయకులు రాబోయే ఎన్నికల్లో టికెట్ దక్కేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నాయకులు వారి అధిష్ఠానాలను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల నియోజక వర్గానికి సంబంధించి ఆయా పార్టీల తరుపున బీసీ సామాజిక వర్గం నుంచి ఎవరికి టికెట్ ఇచ్చినా నాయకులందరూ కలిసికట్టుగా మద్దతు పలకాలని నిర్ణయించారు. మంచిర్యాల నియోజక వర్గంలోని జనాభా మొత్తంలో 60 శాతం బీసీ సామాజిక వర్గం విస్తరించి ఉంది. 2023 ఎస్ఎస్ఆర్ (ప్రత్యేక సమగ్ర సర్వే) ప్రకారం నియోజక వర్గంలో మొత్తం 2 లక్షల 47వేల 737 మంది ఓటర్లు ఉన్నారు. అందులో దాదాపు లక్షా 50వేల వెనుకబడిన కులాలకు చెందిన ఓటర్లు ఉన్నారు. జనాభా ప్రాతిపదికన చూసినా బీసీ జనాభా కూడా అధికంగా ఉండడంతో వచ్చే ఎన్నికల్లో ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులకే టికెట్ ఇచ్చేలా అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**తెరపైకి ఆశావాహుల పేర్లు..**

నియోజక వర్గంలో బీసీ వాదం బలంగా ఉండడం, ఎన్నికలు సమీపిస్తుండడంతో టికెట్ రేసులో పలువురు ఆశావహుల పేర్లు తెర పైకి వస్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేష్‌గౌడ్, శ్రీహర్ష విద్యా సంస్థల అధినేత పల్లె భూమేష్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి డాక్టర్ నీలకంఠేశ్వ ర్‌రావు, బీజేపీ నుంచి డాక్టర్ రఘునందన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే బీసీ వర్గానికి చెందిన మరో వైద్యుడు రమణ సైతం టికెట్ రేసులో ఉన్నారు. ఆయన పార్టీలకతీతంగా తన ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రమణ 2014 ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ టికెట్ ఆశించారు.

## అంబేడ్కర్ - 'నాసిక్ లోని కాలారాం దేవాలయంలో ...

### ఒళ్లు గగుర్పాటు చెందే నాసిక్ పోరాట దృశ్యం

అంబేడ్కర్ - 'నాసిక్ లోని కాలారాం దేవాలయంలో నిమ్న వర్గాలకు ప్రవేశం కల్పించాలం'టూ జరిగిన ఉద్యమంలో పాల్గొన్నారు. నాసిక్ పోరాటాన్ని విజయవంతంగా నడిపేందుకు నిమ్నజాతీయ నాయకులతో ఒక కార్యాచరణ సంఘం ఏర్పడింది. కాలారాం దేవాలయంలోకి అస్పృశ్యులు ప్రవేశించే అవకాశం కల్పించకపోతే ప్రత్యక్ష పోరాటం తప్పదని స్పష్టం చేశారు. ధర్మకర్తల నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో ప్రత్యక్ష పోరాటం ప్రారంభమయింది. 1930 మార్చి 2వ తేదీ ఉద్యమం మొదలయింది. మిలట్రీ బ్యాండ్ వాయిద్యాలు మోగుతుండగా పెద్ద ఎత్తున జనం దేవాలయంవైపు ఊరేగింపుగా బయలుదేరారు. సుమారు 500 మంది స్త్రీలు కూడా ఈ ఉద్యమంలో భాగమయ్యారు. ఆలయం నాలుగు ద్వారాల ముందు వేలాది దళిత ప్రజానీకం ఆలయ ప్రవేశం కోసం వేచి ఉన్నారు. ఆలయం మూసివేయడంతో హిందువులతో సహా ఎవరూ లోపలికి వెళ్ళే అవకాశం లేకుండాపోయింది. సుమారు 8000 మంది దళిత కార్యకర్తలు దేవాలయ ప్రవేశ ఉద్యమంలో పాల్గొన్నారు. నాసిక్ లోని కాలారాం దేవాలయ ప్రవేశ ఉద్యమంలో పాల్గొనేవారి సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతూ పోయింది. ఉపన్యాసాలతోనూ, భజనలతోనూ, బుర్రకథలతోనూ రాత్రంతా గడిచిపోయింది. దేవాలయం తెరవకపోవడంతో డాక్టర్ అంబేడ్కర్ అధ్యక్షతన సమావేశమైన ప్రజలు దేవాలయం ఎంతకాలం మూసి వుంచుతారో అంతకాలం వాలంటరీ దళాలు ఒకదాని తర్వాత ఒకటి నాలుగు ద్వారాల వద్ద కాపలా కాయాలని నిర్ణయించారు. దళాలు దళాలుగా ఆలయ నాలుగు ప్రవేశ ద్వారాల ముందు పగలు, రాత్రులూ వేచి ఉన్నారు. ఈ ఉద్యమం ఏప్రిల్ నెల వరకూ కొనసాగుతూనే ఉంది. నెలరోజులు పైబడి దేవాలయాన్ని మూసివేసారు. శ్రీరామ నవమి దగ్గర పడడంతో ఆలయ నిర్వాహకులు ఆందోళన చేస్తున్న నిమ్న వర్గాలతో చర్చలు జరిపారు. శ్రీరామ నవమికి జరిగే ఉత్సవాల్లో హిందువులతోపాటు, అస్పృశ్యులు కూడా కలిసి పాల్గొనేటట్లు, రథోత్సవంలో ఇద్దరూ కలిసి రథాన్ని లాగేటట్లు ఒప్పందం కుదిరింది. రథోత్సవానికి అంతా సిద్ధమయింది. అంబేడ్కర్, ఆయన అనుచరులు, రథోత్సవ కమిటీ పిలుపుకోసం వేచి ఉండగా పూజారులు సవర్ణ హిందువులు మరో ఇరుకుదారి గుండా దేవుని రథం తీసుకుపోయారు. రథం చుట్టూ సవర్ణ హిందువులు, పోలీసులు సాయుధులై ఉన్నారు. దళితజాతులకు రథం అందకుండా వెళ్ళిపోయింది. కద్రేకర్ అనే దళిత యువకుడు మెరుపులా వెళ్ళి రథాన్ని పట్టుకున్నాడు. దాంతో మరికొంత మంది దళిత యువకులు రథాన్ని చుట్టుముట్టారు. వీరిపై సవర్ణులు రాళ్ళ వర్షం కురిపించడం, కర్రలతో బాదడంతో కద్రేకర్ మరణించడం అనేకమంది గాయపడడం జరిగింది. అంబేద్కర్కు కూడా గాయాలు తగిలాయి. ఆరోజు నగరమంతటా హిందువులకు దళితులకు ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఈ అలజడి నాసిక్ జిల్లా అంతా పాకిపోయింది. ఆలయం మూతపడిన కోపాన్ని సవర్ణ హిందువులు దళితులపై చూపారు. పిల్లలను స్కూలు నుంచి తీసివేయడం, సరుకులు అమ్మకపోవడం, ముఖ్యమైన రోడ్లమీద నడవనివ్వకపోవడం వంటివి చాలాకాలం జరిగాయి. లికాలారాం దేవాలయం పూజలు లేకుండా సంవత్సరంపాటు మూతపడింది. "ప్రాణాలు తెగించయినా దేవాలయ ప్రవేశ పోరాటం మరింత తీవ్రంగా కొనసాగించాల్సింది"గా తన అనుయాయులకు అంబేద్కర్ పిలుపు నిచ్చారు. ఈ ఉద్యమం సుదీర్ఘకాలం జరిగింది. ఉద్యమంలో పాల్గొన్నవారికి జిల్లాలో దళిత వర్గాల నుంచి ప్రత్యేకమైన సహకారాలందాయి. ధాన్యం, పప్పు తదితర పదార్థాలు ఎప్పటికప్పుడు సరఫరా అవుతుండేవి. అరెస్టులు కావడం, విడుదలవ్వడం ఈ ఉద్యమంలో సాధారణమయ్యాయి. 1930లో ప్రారంభమైన నాసిక్ ఉద్యమం 1935 వరకు కొనసాగింది. చారిత్రాత్మకమైన ఈ పోరాటం నాసిక్ ఉద్యమంగా పేరుపొందింది. నాసిక్ ఉద్యమం ప్రభావం దళిత ప్రజల్లో ఆత్మగౌరవాన్ని, చైతన్యాన్ని పెంచాయి. దేవాలయ ప్రవేశం గురించి మాట్లాడే కుహానా సంస్కర్తలయొక్క అసలు స్వరూపాన్ని తెలియజేశాయి.

## ఎల్బీనగర్‌లో రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం..

(మొదటి పేజీ తరువాయి)

ఆయా చోట్ల ప్రైవేటు వ్యక్తులు వెంచర్లు చేసి ప్లాట్లను విక్రయించారు. కొందరు ఇండ్లను కూడా నిర్మించుకున్నారు. అయితే 1998 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 22ఏ(నిషేధిత భూముల) జాబితాలో కొన్ని సర్వే నంబర్లను చేర్చింది. దీంతో రిజిస్ట్రేషన్ల శాఖ ఆయా సర్వే నంబర్లలోని భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేసింది. అప్పటికే కొన్నింటికి రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికీ వాటిపై హక్కులేకుండా పోయింది. ఈ కారణంగా నిర్మాణాలు జరగక, అభివృద్ధికి అధికారుల నుంచి అనుమతులు లేక సౌకర్యాలు కరువయ్యాయి. ఎన్నో ఏండ్లుగా అక్కడి ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం చేసుకుంటున్నప్పటికీ బిడ్డల వివాహాలకు, కొడుకుల చదువులకు బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకునే పరిస్థితి లేక ఇంటి యజమానులు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. పదిహేను ఏండ్లుగా పోరాటం చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం కూడా పరిష్కారం దిశగా చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలోనే తమ సమస్యను పరిష్కరించాలని మంత్రి కేటీఆర్‌ను స్థానికులు విజ్ఞప్తి చేశారు. దీంతో ఈ రిజిస్ట్రేషన్ల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో భూ క్రమబద్ధీకరణ కోసం గత ఏడాది నవంబర్‌లో జీవో 118ను విడుదల చేశారు.జీవో 118 ప్రకారం ఒక్కొక్కరికి గరిష్టంగా వెయ్యి గజాల వరకు నిర్మాణాలతో కూడిన స్థలాన్ని క్రమబద్ధీకరించారు. ఇందుకోసం గజానికి రూ.250 చొప్పున నామమాత్రపు ఫీజును వసూలు చేశారు. అలా క్రమబద్ధీకరించిన స్థలాలకు సంబంధించిన పట్టాలను ఇవాళ మంత్రి కేటీఆర్ లబ్ధిదారులకు అందజేశారు.

**ఈ జీవోతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో లబ్ధిపొందిన కాలనీలు**

శ్రీనిధి కాలనీ, మల్లికార్జున హిల్స్, మారుతీనగర్ కాలనీ, శ్రీనిధి కాలనీ, జనార్దన్‌రెడ్డి నగర్, మారుతీనగర్, ఈస్ట్ మారుతినగర్, అవంతి కాలనీ, మాధవనగర్ కాలనీ, మల్లారెడ్డి కాలనీ, రాజిరెడ్డి నగర్, ఎస్‌వి కాలనీ, వినాయకనగర్, బాలాజీనగర్, శ్రీరామహిల్స్, వివేకానందనగర్, రాగాల ఎన్‌క్లేవ్, పద్మావతి నగర్, కమలానగర్, సీఆర్ ఎన్‌క్లేవ్, గణేశ్‌నగర్, లలితానగర్ నార్త్ కాలనీ, ఈశ్వరిపురం కాలనీ, జైపూర్ కాలనీ, కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, సాయినగర్, ఎస్‌కేడీ నగర్, శ్రీరామ్ నగర్, బీఎన్ రెడ్డి నగర్, వైదేహినగర్, శ్రీపురం కాలనీ, సాగర్ కాంప్లెక్స్, విజయ్‌నగర్ కాలనీ, సీబీఐ కాలనీ, సామనగర్ కాలనీ, కాస్మోపాలిటన్ కాలనీ, బ్యాంకు కాలనీ.

# సర్కారుకు ఆదాయం తప్ప గ్రామాల అభివృద్ధి శూన్యం

**పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి**

**మా గ్రామాలను మున్సిపాలిటీలో కలపొద్దని రోడ్డుపై ధర్నా నిర్వహించిన 10 గ్రామాల ప్రజలు**





చేవెళ్ల,ఆగస్టు 02(ప్రజా పాలన): చేవెళ్ల మున్సిపాలిటీలో తమ గ్రామాల్లో కలపొద్దని 10 గ్రామ పంచాయతీల ప్రజలు పెద్ద ఎత్తున పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ ఆధ్వర్యంలో చేవెళ్ళ మండల కేంద్రంలోని బీజాపూర్ రహదారిపై రాస్తారోక ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న సర్వసభ్య సమావేశం వద్దకు చేరుకొని సర్పంచ్ లను ఘోరవ్ చేశారు. గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ చేయ కుండా సర్పంచ్, ప్రజాప్రతినిధులు ఎలా నిర్ణయం తీసుకుంటారని సర్పంచ్ డౌన్ డౌన్ అని మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు అని నినాదాలు చేశారు. అలాగే తమ గ్రామాలను మున్సిపాలిటీలో కల్పకుండా తీర్మానం చేయాలని ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, ఎంపీడీవో హిమబిందుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా చింపుల సత్యనారాయణ, దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ... అధికార వికేంద్రీకరణ చేయాలని కొత్తగా జిల్లాలు, మండలాలు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం మళ్లీ కొత్తగా అన్ని గ్రామాలను కలిపి చేవెళ్ల మున్సిపాలిటీ చేస్తాం అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. చేవెళ్ల ను మున్సిపాలిటీ చేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ మున్సిపాలిటీలో మా 10 గ్రామాలను కలుపొద్దని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో గ్రామాలను కలిపితే జాబ్ కార్డు ఉన్న ప్రజలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని చెప్పారు. ప్రజలపై పన్నుల భారం మోపడానికే మున్సిపాలిటీ నా అని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం వలన గవర్నమెంట్ కు ఆదాయం పెరుగుతుంది తప్ప గ్రామాలకు ఒరిగేదేమీ లేదని అభివృద్ధి శూన్యం అన్నారు. గ్రామాలను మున్సిపాలిటీలో కలపడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ఎవరిని అడిగారని ఎంపీ ఎమ్మెల్యేలు చేవెళ్లను మున్సిపల్ గా డిక్లేర్ చేశారో తెలపాలన్నారు. గ్రామాలలో సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రజాభిప్రాయసేకరణ చేయకుండా గ్రామాలను మున్సిపాలిటీలో ఎలా విలీనానికి అంగీకరిస్తున్నారో గ్రామ ప్రజలకు తెలపాలన్నారు. కొందరి స్వార్థ ప్రయోజనాల కొరకే గ్రామాలను మున్సిపాలిటీలో కలుపుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలు ముద్దు మున్సిపాలిటీ వద్దు అని గ్రామాలలో ఎక్కువ ప్రజలంతా కోరుకుంటున్నారని, ఒకవేళ మున్సిపాలిటిలో 10 గ్రామాలను విలీనం చేస్తే గ్రామాల ప్రజలంతా ఏకమై ప్రభుత్వంపై తిరగబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పామేన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి పిఎస్సిఎస్ డైరెక్టర్లు మస్తుదన్ రెడ్డి, రాములు, దేవుని ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, దావల్గారి కరుణాకర్ రెడ్డి, ఎర్ర గోపాల్, వెంకటయ్య, అంగరవెల్లి రాజు, కొండని ప్రవీణ్ కుమార్, బాబు, మహేష్, శ్రీనివాస్, సామ కృష్ణారెడ్డి, నరేందర్ గౌడ్, 10 గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో ఖబ్జాలు అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : కేబీ జిల్లాలో కబ్జాలు అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దినకర్ మాట్లాడుతూ బీడీ పిపి భూములను కొందరు అక్రమార్కులు అక్రమాలు చేసి కబ్జాలు చేస్తున్నారని అన్నారు. జిల్లా ఏర్పడిన నుండి జిల్లాలో భూములకు రెక్కలు రావడం వలన కొంతమంది అదే అదునుగా తీసుకొని అక్రమాలు చేస్తున్నారన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో చాలా హాస్టల్ లు సొంత భవనాలు లేక, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, సొంత భవనాలు కావాలంటే ప్రభుత్వ భూములు అవసరమని, అలాంటి తరుణంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడితే హాస్టళ్లకు సొంత భవనాలకు స్థలం ఎక్కడినుండి తెస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కబ్జా చేసినప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, నిఖిల్, టీకనంద్ లు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఫిజియోథెరపీ సెంటర్ ను ప్రారంభించిన చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి



చేవెళ్ల,ఆగస్టు 02 (ప్రజా పాలన): చేవెళ్లలో ప్రజల సౌకర్యార్థం ఫిజియోథెరపీ సెంటర్ ను ప్రారంభించినట్లు చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ రెడ్డి చేవెళ్ల ఎంపీటీసీ సభ్యుడు సున్నపు వసంతం తెలిపారు. ఓం సాయి ఫోటో స్టూడియో ప్రక్కన ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ సెంటర్ ను బుధవారం చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ శ్యామలయ్య తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ఫిజియోథెరపీ సెంటర్ ను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం చేవెళ్లలో సెంటర్ ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్లపాటి కృష్ణారెడ్డి, చేకూరి భోజిరెడ్డి, అల్లాడ బోజి రెడ్డి, న్యాలట సుదర్శన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ తహశీల్దార్ చివుగుల రమణి బదిలీ



బోనకల్, ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి::బోనకల్ తహశీల్దార్ రమణీను బదిలీ చేస్తున్నట్టు ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం అధికారుల బదిలీల ప్రక్రియను చేపట్టింది. బదిలీలో భాగంగా తహశీల్దార్ చివుగుల రమణీ ను మహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



సైదాపూర్ ప్రజా పాలన ఆగస్టు 2: సైదాపూర్ మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల పి డి ఎస్ రేషన్ బియ్యాన్ని కొందరు దళారులు వివిధ ప్రాంతాలలో అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు ఈ క్రమంలో సైదాపూర్ మండల కేంద్రంలో అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న టాటా ఏస్ వాహనం నంబర్ AP 36 Y 1792 గల వాహనం పోలీసులు తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోని తీసుకొని విచారించగా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన బత్తుల బిక్షపతి అను అతడు మరియు బత్తుల చింటు అను ఇద్దరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని ఏ స్ఐ జన్ను ఆరోగ్యం మరియు సిబ్బంది పట్టుకొని కేసు నమోదు చేయనైనది రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఎంతటి వారైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏస్ఐ ఆరోగ్యం తెలిపారు.

## తూ తూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

**హాజరుకాని ప్రజాప్రతినిధులు**





చేవెళ్ల,ఆగస్టు 02 (ప్రజా పాలన): చేవెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో హిమబిందు అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజా సమస్యలపై గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో సర్వసభ్య సమావేశం అంతంత మాత్రమే కొనసాగింది. అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఇనుప స్తంభాలు ప్రమాదకరంగా మారాయని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య అధికారి మాట్లాడుతుండగా పలుగుట్ట సర్పంచ్ జనర్దన్ రెడ్డి లేచి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు సరిగా రావడం లేదని ఎంఈఓ మీరు ఏమి చేస్తున్నారని, ప్రతి రోజు ఒక ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేయాలని సర్పంచ్ సూచించారు. మన ఊరు మనబడి లో పనులను పూర్తిచేయాలని కోరారు. వర్షాలతో గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతల మయంగా మారాయని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాటికి మరమ్మత్తులు చేపించాలని ఆర్ అండ్ బి అధికారులకు సర్పంచులు కోరారు. గ్రామాలలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ... గ్రామాలలో నెలకొన్న విద్యుత్ రోడ్లు వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో పేకాట ఆడుతున్న ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్ట్




సైదాపూర్ ప్రజా పాలన ఆగస్టు 2: సైదాపూర్ ఎస్ ఐ జన్ను ఆరోగ్యం మరియు సిబ్బంది పెట్రోలింగ్ చేయుచుండగా నమ్మదగిన సమాచారం మేరకు సైదాపూర్ మండలంలోని రాయికల్ గ్రామంలోన అక్కు రాజయ్య అను అతని ఇంటిలో అక్కు రాజయ్య, తో దాడి నాగరాజు, మరియు చేరాల రాజు, రజక్ అను రాయికల్ గ్రామస్తులు పేకాట ఆడుచున్నారని సమాచారం ఇవ్వగా అదుపులోకి తీసుకొని ముగ్గురి వద్ద 3,500 /- రూపాయలు దొరకగా వారి ముగ్గురి పై కేసు నమోదు చేయడము జరిగిందని ఎస్ ఐ జన్ను ఆరోగ్యం తెపిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులపైన ప్రభుత్వం నిర్లక్ష్యం

**జిల్లా జిపి జెఎసి అధ్యక్షులు కొప్పుల శంకర్**



సైదాపూర్ ప్రజా పాలన ఆగస్టు 2: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై సమ్మె చేస్తున్న 28వ రోజులకు సందర్భంలో గ్రామపంచాయతీ కార్మికులకు జిల్లా గ్రామ పంచాయతీల జిల్లా జేఏసీ అధ్యక్షులు కొప్పుల శంకర్ మండల అధ్యక్షులు మలుగూరి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో రాష్ట్రవ్యాప్త సమ్మెకు ముఖ్యఅతిథిగా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల పైన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సూచన పేరుతో మళ్లీ మళ్లీ వస్తుందని ఇందులో పనిచేస్తున్న వారంతా దళితులు గిరిజనలు మైనార్టీలు బీసీలు పనిచేస్తున్నారు కావున ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వెంటనే రాష్ట్ర దేశ నాయకులను చర్చలోకి పిలవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అదేవిధంగా జీవో నెంబర్ 60 ప్రకారం అమలు చేయాలని చెప్పి ప్రభుత్వానికి ఇచ్చిన 14 ను డిమాండ్లను వెంటనే చర్చించి అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిపి గ్రామ గ్రామ పంచాయతీల జేఏసీ అధ్యక్షులు కొప్పుల శంకర్ సైదాపూర్ మల్టీపర్పస్ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు మలుగూరి ప్రేమ్ కుమార్ రాజు చంద్రశేఖర్ శంకర్ నాయక్ పోడిశెట్టి సారయ్య బాబన్న పైడిపల్లి కుమార్ మోలుగురు సదయ్య సుంకర సంపత్ కొమ్ముల బిక్షపతి కలకోటి కిషోర్ దాసరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 03, ఆగష్టు 2023

# జవాబుదారీతనం లేని ప్రధాని

అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ హింసను అరికట్టి, శాంతిని తిరిగి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. వాస్తవంగా అక్కడ జరుగుతున్నది ఎవరూ ఊహించనిది. సున్నితమైన ఈ ఈశాన్య రాష్ట్రంలో చెలరేగుతున్న విషాదాన్ని గురించి మాట్లాడేందుకు దేశ ప్రధాని మొండిగా తిరస్కరిస్తున్నారు. డబుల్ ఇంజను ప్రభుత్వం (కేంద్ర రాష్ట్రాల్లో రెండు చోట్లా బిజెపి ప్రభుత్వాలే వున్నాయి) ప్రధానిగా, మణిపూర్‌లో జరుగుతున్న నరమేధానికి ఎలాంటి జవాబుదారీ వహించడం లేదు. దాదాపు గత మూడు మాసాలుగా జాతీయ రాజకీయ పరిణామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా ఉన్న మణిపూర్ ఘటనలు నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన ఎంత ముదనష్టంగా వుందో కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాయి. ఈ నిరంకుశ ప్రభుత్వం ఎవరికీ జవాబుదారీ వహించడం లేదు. జాతులు, తెగల మధ్య హింసాకాండతో మణిపూర్ అట్టుడుకుతోంది. ఇంతవరకు 150 మందికి పైగా చనిపోయారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా మహిళలపై భీతిగొలిపే రీతిలో నేరాలు జరుగుతున్నాయి. ఈ పరిణామాలను యావద్దేశం తీవ్ర ఆందోళనతో తిలకిస్తున్నది. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ హింసను అరికట్టి, శాంతిని తిరిగి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. వాస్తవంగా అక్కడ జరుగుతున్నది ఎవరూ ఊహించనిది. సున్నితమైన ఈ ఈశాన్య రాష్ట్రంలో చెలరేగుతున్న విషాదాన్ని గురించి మాట్లాడేందుకు దేశ ప్రధాని మొండిగా తిరస్కరిస్తున్నారు. డబుల్ ఇంజను ప్రభుత్వం (కేంద్ర రాష్ట్రాల్లో రెండు చోట్లా బిజెపి ప్రభుత్వాలే వున్నాయి) ప్రధానిగా, మణిపూర్‌లో జరుగుతున్న నరమేధానికి ఎలాంటి జవాబుదారీ వహించడం లేదు. సాయుధులైన మెయితీ పురుషులు ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో, అందునా పార్లమెంట్ సమావేశాల ప్రారంభ సమయం కావడంతో ప్రధాని మోడీ మణిపూర్‌పై నోరు విప్పక తప్పని పరిస్థితి ఏర్పడింది. అది కూడా పార్లమెంట్ వెలుపల మాట్లాడారు. ఆ ఇద్దరు మహిళలకు జరిగిన దాని పట్ల దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. కానీ ఆ వెంటనే, మహిళలపై ఇటువంటి నేరాలు జరిగినపుడు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కఠినంగా అణచివేయాలంటూ సమస్యను పక్కదారి పట్టించే యత్నం చేశారు. రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్ వంటి ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల్లో మహిళలపై జరిగే దాడులు, నేరాల విషయాన్ని ప్రస్తావించాలని తన పార్టీ నేతలకు, పార్టీ అధీనంలోని ఐటి విభాగానికి ఆయన ఈ విధంగా ఒక సంకేతమిచ్చినట్లైంది. మణిపూర్‌లో తలెత్తిన పరిస్థితుల తీవ్రతను ప్రధాని, బిజెపి గుర్తించ నిరాకరించే ఈ ధోరణి ఒక మానసికోన్మత్తత నుంచి వచ్చిందే తప్ప మరొకటి కాదు. మహిళలపై దాడులు ఏ రాష్ట్రంలో జరిగినా వాటిని నిర్దిష్ట నేరాలుగానే చూడాలి. మణిపూర్‌లో పరిస్థితి అలాంటిది కాదు. ఇక్కడ, ఒక ప్రత్యేక తెగకు చెందిన మహిళలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. వారు ఆ కమ్యూనిటీకి చెందడమే నేరం అన్నట్టుగా ఉంది. కుకీ మహిళలపై జరుగుతున్న హింస, అకృత్యాలన్నీ ముందస్తు పథకం ప్రకారం జరిగినవే. ఫాసిస్టు ఆరెస్సెస్ ప్రవచించే జాతుల ప్రక్షాళనా కార్యక్రమంలో భాగమే ఇదంతా. ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఘటనలతో మణిపూర్ ఘటనలను ప్రధాని పోల్చడమే తప్పు. మణిపూర్ పరిస్థితులపై ప్రధాని ఒక ప్రకటన చేయాలంటూ పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్ అత్యంత సముచితమైనది. ప్రధానిగా, ఆయన పార్లమెంట్‌కు వచ్చి కీలకమైన మణిపూర్‌పై ఒక ప్రకటన చేయాల్సి వుంది. ప్రధాని, పార్లమెంటుకు జవాబుదారీ అన్న మౌలిక సూత్రాన్ని సైతం ఆయన గుర్తించడం లేదు. అందుకే, ప్రధాని, పాలక పార్టీ ఇటువంటి ప్రకటన చేయడానికి ససేమిరా అంటున్నాయి. అలా ప్రకటన చేసినట్లైతే ఉభయసభల్లోనూ చర్చకు అది ఒక ప్రాతిపదికగా ఉంటుంది. అందుకు ప్రధాని తిరస్కరిస్తుండడం వల్లే అది పార్లమెంటులో ప్రతిష్టంభనకు దారితీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం నుండీ ఇదే పరిస్థితి. హిందూత్వ–నిరంకుశ ప్రభుత్వ స్వభావాన్ని సరిగా గ్రహించలేకపోతే, మణిపూర్‌పై ప్రధాని మాట్లాడడానికి, పార్లమెంటుకు జవాబుదారీ వహించడానికి ఎందుకు తిరస్కరిస్తున్నారో అర్థం చేసుకోలేరు. మణిపూర్‌లో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కుకీ గిరిజన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని మెయితీలలో మత దురహంకారాన్ని రెచ్చగొడుతున్నారు, కుకీ కమ్యూనిటీకి బహిరంగంగానే వ్యతిరేకంగా మాట్లాడుతూ, వారిని విదేశీయులుగా, గంజాయి సాగుచేసే వారిగా ముద్ర వేశారు. "విదేశీయులైన కుకీ వలసవాదులు సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై ఆధిపత్యం సాధించిన తర్వాత ఆదివాసులైన రాష్ట్ర ప్రజలు రెండో తరగతి పౌరుల స్థాయికి కుదించబడ్డారు." అంటూ మేలో ఈ అల్లర్లు తలెత్తడానికి కేవలం ఒక నెల రోజుల ముందే ముఖ్యమంత్రి ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక అయిన ఆర్గనైజర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అస్సాం, ఈశాన్య ప్రాంతాల నుండి అక్రమంగా వలసవాదులు వెల్లువెత్తారన్న ఆర్‌ఎస్‌ఎస్ సుదీర్ఘకాల ప్రచారాన్నే ఆయన కూడా పునరుద్ఘాటించారు. మెయితీ తీవ్రవాద సంస్థ అయిన ఆరంబై తెంగోల్‌ను బీరేన్ సింగ్ ప్రోత్సహిస్తున్నారు. ఈ సంస్థకి చెందిన వారే లోయలో కుకీ మహిళలపై, ఇళ్ళపై జరిగే దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. దాడులు, ప్రతి దాడులతో మెయితీ, కుకీ కమ్యూనిటీలకు చెందినవారు బాధితులుగా మారుతున్నారు. జాతుల మధ్య హింసను ప్రేరేపించడంలో బీరేన్‌సింగ్ చేసిన నేరం ఇది. నరేంద్ర మోడీ, బిజెపి ఈ అంశాన్ని కప్పిపుచ్చాలని చూస్తున్నాయి. ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం రాజీ పడ్డారని, వారు నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతున్నారని, పరిస్థితిని అదుపుచేయలేక పోతున్నారని తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వమే పరిస్థితిని అదుపుచేయగలదనే రీతిలో కేంద్ర ప్రభుత్వం మాట్లాడుతోంది. 2002 అల్లర్ల, హింసాకాండ సమయంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నపుడు నరేంద్ర మోడీ ఏ రీతిన వ్యవహరించారో, అదే రీతిలో బీరేన్‌సింగ్ కూడా వ్యవహరిస్తున్నారు. మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితులకు మూల కారణమేమిటనేదీ మోడీకి బాగా తెలుసు– జాతుల పరంగా వైవిధ్యభరితమైన, సున్నితమైన రాష్ట్రంలో విచ్ఛిన్నకర హిందూత్వ రాజకీయాలే దీనికి కారణం–అనే విషయం నిరంకుశ నేతగా మోడీ తానెవరికీ చివరకు పార్లమెంట్‌కు సైతం జవాబుదారీ వహించాలని అనుకోవడం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. చర్చ ద్వారా మణిపూర్‌లో పరిస్థితిని ప్రముఖంగా ప్రస్తావించడానికి, ఆ చర్చకు స్పందించేలా మోడీ మెడలు వంచడానికి ఇదొక్కటే మార్గం.

# భారతదేశమా.. మేలుకో!

'ఆరోగ్యకరమైన రాజకీయ వ్యవస్థ హింసను ప్రోత్సహించదు. అలాంటి సమాజం హింసను సహించదు. కానీ నేడు భారతీయ సమాజంలో హింసాత్మక అల్లర్లు సంస్థాగత వ్యవస్థగా రూపొందినయ్' అన్నారు రాజనీతి శాస్త్రవేత్త పాల్ ఆర్ బ్రాస్– ఆ మాటలు నిజమేనని బీజేపీ డబులింజన్ సర్కారు పాలనలో జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురుచూడకండి. లేవండి, చేయీ చేయీ కలిపి నడుద్దాం! కర్ణాటకలో కుల, మత, పార్టీలకతీతంగా, వివిధ ప్రజాసంఘాలు సామాజిక శ్రేయోభిలాషులంతా కలిసినడిచారు. మత విద్వేష రాజకీయాలను నిరసించండని ప్రబోధిస్తూ కర్ణాటకను కాపాడుకున్నారు!




వారి మార్గాన ఆసేతు హిమాచల పర్యంతం, మతవిద్వేష రాజకీయాలను నిరసిస్తూ మన దేశాన్ని మనమే కాపాడుకుందాం. భారతీయ జనతా పార్టీ ఎన్నికలకు ముందు ఉద్దేశపూర్వకంగానే హింసాత్మక ఎత్తుగడలను చేపడుతున్నది. దేశభక్తి మేలి ముసుగులో, మత ఘర్షణలు సృష్టించి తద్వారా వచ్చే సానుభూతితో, మెజారిటీ మతస్థుల పోలరైజేషన్‌తో ఎన్నికల్లో లబ్ధి పొందటాన్ని ఆనవాయితీగా మార్చుకున్నది. ఇంటర్నెట్ నిలిపివేశాం గనుక తమ అల్లర్లను దేశం, ప్రపంచం చూడలేదనుకుంటున్నది మోదీ ప్రభుత్వం. 'అందరి అంతరంగాలను సర్వాంతర్యామి సదా చూస్తూనే ఉంటాడు' అన్న గీతా ప్రబోధాన్ని 'అంతరంగమందు అపరాధములు చేసి, మంచివాని వలెను మనుజుడుండ, ఇతరు లెరుగకున్న, ఈశ్వరుడెరుగడా?' అంటూ విశదీకరించాడు ప్రజాకవి వేమన.

ఉదాహరణకు.. 1. ఇంటర్నెట్‌ను ఆపేయడంలో భారత నెం–1 స్థానంలో ఉన్నదన్న విమర్శను, జీ–20 సమావేశాల్లోనే ఎదుర్కొన్నారు మోదీ. 2. మోదీ ప్యారిస్‌లో అడుగుపెట్టబోయే ముందుగానే 'మణిపూర్ హింసాకాండ పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ, అందుకు కారకులైన కొందరు బీజేపీ నేతల వ్యవహారాన్ని తీవ్రంగా తప్పుబడుతూ యురోపియన్ యూనియన్ (ఈయూ) తీర్మానం చేసింది. 3. అమెరికన్ సెనేటర్లు కొందరు, ఆ విషయంపై భారత ప్రధానిని నిలదీయాలని బైడెన్‌కు సంయుక్తంగా లేఖ రాశారు. 4. మణిపూర్ అత్యాచార సంఘటనలను 'వాషింగ్టన్ పోస్ట్' మొదలైన అమెరికా, బ్రిటన్ పత్రికలు పతాక శీర్షికన ప్రచురించాయి. 5. మణిపూర్ హింసాకాండ పూర్వాపరాలను పరిశీలించిన 'అశోక్ స్వైన్' అనే స్వీడన్ ప్రొఫెసర్ 'మణిపూర్ సీఎం బిరేన్‌సింగ్, 2002 నాటి మోదీ గుజరాత్ మాడల్‌ను అనుసరిస్తున్నాడు. అందులో భాగంగానే.. మణిపూర్ మైనారిటీ కుకీ ఆదివాసీ క్రైస్తవులపై మెజారిటీ మెయితీ మూక దాడులకు గేట్లు తెరిచాడు. తత్ఫలితంగా వేలాది గ్రామాలు, వందలాది చర్చీలు భస్మమయ్యాయి. 148 మంది చనిపోయారు, వేలాది మంది క్షతగాత్రులయ్యారు. నిరాశ్రయులైన 60 వేలమంది కొండ, కోనల్లో తలదాచుకుంటున్నారు. మైనారిటీలపై జుగుప్సాకరమైన సామూహిక అత్యాచారం మెజారిటేరియన్ల ఆయుధంగా రూపొందింది. బీజేపీ పాలనలో' అంటూ విశ్లేషించారు. ఈ హింసకు మూలమేమిటో తెలియని అమాయకులు నిరుపేద మెయితీ, కుకీ, నాగాలు స్త్రీ, బాల, వృద్ధులు. శరణార్థుల శిబిరాలలో ఆకలి తీర్చుకుంటున్నారేమో గాని, సానిటరీ, మందులు, పౌష్టికాహారలేమితో, అరకొర వసతులతో అల్లాడుతున్నారు.

ఈనేపథ్యంలో జుగుప్సాకరమైన అశ్లీల వీడియో వైరలయ్యాక, ఆసేతుహిమాచల పర్యంతం భారతీయులు, ముఖ్యంగా భారతదేశ, హైందవ పరిరక్షకునిగా మోదీని ఆరాధిస్తున్నవారే సిగ్గుతో తలవంచుకొని ఇలా వాపోతున్నారు. శ్రీరాముడు మాకు ఆదర్శమంటున్న బీజేపీ పాలనలో 'రామరాజ్యం' కాకున్నా ఫర్వా లేదు, కానీ రావణ, దుర్యోధన, దుశ్శాసన రాజ్యం కన్నా, అవమానకరంగా రూపొందింది భారత్! రావణుడు స్త్రీని అపహరించాడు కానీ తాకలేదు. దుర్యోధన, దుశ్శాసనులు స్త్రీని వివస్త్రను చేశారు కానీ, అత్యాచారం చేయలేదు. 'బేటీ బచావో! బేటీ పడావో' అంటూ గొప్పగా నినదించిన నరేంద్ర మోదీ, బీరేన్‌సింగ్ వగైరాల డబులింజన్ సర్కారు పాలనలో కఠువా, ఉన్నావ్, హత్రాస్, మణిపూర్‌లలో మృగాలు కూడా సిగ్గుపడేలా స్త్రీలపై సామూహిక అత్యాచారం చేసి హతమార్చారు. బిల్కిస్ బానో వంటి గర్భిణీ స్త్రీని కూడా పైశాచికంగా అత్యాచారం చేసి, ఆమె కూతురిని రాక్షసంగా హతమార్చారు! అట్టి నికృష్టులను, క్షమాభిక్ష పేరిట విడుదల చేసి, హారతులతో స్వాగతించి, దండలతో సన్మానిస్తుంటే చూస్తుండిపోయారు భారత ప్రధాని. 'ప్రజాస్వామ్య దేవాలయ'మని మోదీ చెప్తున్న పార్లమెంటు భవనం ముందుకొచ్చి 'మోదీజీ, మీ బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ మమ్మల్ని లైంగికంగా వేధిస్తున్నాడు. దయచేసి అతన్ని శిక్షించి, మమ్మ రక్షించ'మని వేడుకున్నారు దేశానికి అంతర్జాతీయ 'కీర్తి పతకాల'ను సాధించిన మహిళా రెజ్లర్లు. వారిని పోలీసులు ఈడ్చుకెళ్తుంటే, కనీసం ప్రపంచం కోసమైనా ఖండించలేదు మోదీ. ఇక మణిపూర్‌లో రక్షకభటుల ముందే మహిళలను నగ్నంగా ఊరేగించారు, అడ్డుకున్నవాళ్ల తండ్రిని, తమ్ముని హతమార్చారు. సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు మెయితీలు. వాళ్ల క్రూరత్వానికి బలైన వారిలో, భారత మాజీ సైనికుని భార్య కూడా ఉన్నది. 'కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి శత్రుమూకల బారినుంచి నా దేశాన్ని కాపాడుకోగలిగాను, నేడు నా భార్యతో సహా మరో ఇద్దరు మహిళలను లాక్కెళుతున్న మెయితీ హిందూ మూకల బారినుంచి కాపాడుకోలేకపోయా'నంటూ కన్నీళ్లు కార్చాడు ఆ సైనికుడు. మెయితీలు, కుకీలు, నాగాలు మేమంతా దేశం కోసం 'అసోం రెజిమెంట్‌లో' కలిసి పోరాడిన వీర సైనికులం. నేడు తగులబడుతున్న నా మణిపూర్‌లో నా ప్రజలంతా కాలిపోతున్నారు. అయినా సరే, నా రాష్ట్రంతో సహా నా దేశ రక్షకుడైన ప్రధాని నరేంద్ర మోదీ కనీసం నోరెత్తటం లేదంటూ' ధారాపాతంగా కన్నీరు కార్చాడు ఓ మాజీ కల్నల్.

మణిపూర్ వెళ్లిన నిజ నిర్ధారణ కమిటీ, కొందరు బీజేపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, స్థానికులు, జాతీయ, అంతర్జాతీయ పరిశీలకుల మాటల సారాంశం ఇదీ.. 'మణిపూర్‌కు విద్వేషపు నిప్పంటించి, ఆ మంటలు ఆరకుండా ఆజ్యం పోస్తున్నది బీజేపీ డబులింజన్ సర్కారే. తద్వారా వాళు నెరవేర్చుకోదల్చుకున్న లక్ష్యాలివీ..

1. బీజేపీ పాలనలో కొందరు కార్పొరేట్ల సిరులు అంబరాన్నంటినా, కోట్లాది ప్రజల ఆదాయాలు పాతాళానికి, అన్నింటి ధరలు ఆకాశానికి చేరటం దేశ మెరిగిన సత్యం. అందుకు దేశంతో పాటు మెయితీలతో సహా, మణిపూర్ ప్రజలందరిలోనూ బీజేపీ పట్ల ఆగ్రహం పెల్లుబుకింది. మెయితీ మహిళలు బీజేపీ పీడబ్ల్యూడీ మంత్రి ఇంటిని తగలబెట్టటం వాళ్ల ఆగ్రహానికి పరాకాష్ఠ. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, వాళ్ల ఆగ్రహాన్ని, బీజేపీపై నుంచి దారి మళ్లించటం. 2. కుకీలను టార్గెట్ చేసి, మత విద్వేషాన్ని రెచ్చగొట్టి 55 శాతం మెజారిటీ మెయితీ ఓటర్ల పోలరైజేషన్‌తో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవటం బీరేన్‌సింగ్ లక్ష్యం. 3. మణులు, వజ్రాలతో సహా 42 రకాల విలువైన ఖనిజాలున్న మణిపూర్ పర్వత భూములపై బీజేపీ ఆత్మీయ కార్పొరేట్ల కన్నుపడింది. వాళ్ల దురాశను నెరవేర్చేందుకు అక్కణ్నుంచి కుకీ ఆదివాసులను వెళ్లగొట్టాలి. కార్పొరేట్లకు ఖనిజ భూములను అప్పగించేందుకు అక్కడి గిరిజనులపై దాడులు చేయించటం బీజేపీ–ఆర్‌ఎస్‌ఎస్‌ల నైజం. మోదీ హయాంలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, నేడు మణిపూర్ గిరిజనులపై జరుగుతున్న దాడులే అందుకు నిదర్శనాలంటున్నారు పరిశీలకులు. మెయితీలకు ఎస్టీ హోదా రాకపోవటమే వాళ్ల బాధలకు కారణం అన్న బీజాన్ని నాటి వాళ్ల ఆగ్రహాన్ని బీజేపీ నుంచి, కుకీల మీదికి మళ్లించారు. ఎస్టీ హోదా కోసం మెయితీలను కోర్టుకెక్కించారు. ఆ దిశగా పరిశీలించమని హైకోర్టు బీరేన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేంద్ర ఆదివాసీ మంత్రిత్వశాఖ తక్షణం సానుకూలంగా స్పందించింది. అదే సమయాన కుకీలు మయన్మార్ నుంచి వలస వచ్చిన సంచారజాతులవారే కానీ, భారతీయ ఆదివాసీలు కారన్న దుష్ప్రచారాన్ని బీజేపీ హోరెత్తించింది. నాడు బ్రిటిష్ వారు పర్వత ప్రాంత కుకీలకు ఎస్టీ హోదానిచ్చి, మైదాన మెయితీలకివ్వకుండా, పరస్పర ద్వేషాన్ని రగిలించారని, అందుకే ఇప్పుడైనా మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ తమ ఆర్గనైజర్ పత్రిక ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ విస్తృతంగా ప్రచారం చేసింది.

వీహెచ్‌పీ కూడా 'హిందూ విశ్వ' పత్రికలో అలాగే రాసి, దానికి కుకీ క్రైస్తవులు పలు హైందవ దేవాలయాలను కూల్చారన్న అభాండాన్ని జోడించి, మెయితీ హిందువుల్లో మతవిద్వేష జ్వాలలను రేపాడు మిళింద పాండే. ఇవన్నీ ప్రణాళికాబద్ధంగా చకచకా జరిగాయంటున్నారు పరిశీలకులు.

ఇక బీరేన్‌సింగ్ ఏకపక్షంగా కుకీల గ్రామాలతో సహా పలు పర్వత భూములను రిజర్వు ఫారెస్టుగా ప్రకటించటం, ఆక్రమణలన్న నెపంతో వాళ్ల గ్రామాలను ఖాళీ చేయిస్తాననటం, మణిపూర్‌లో ఎన్ఆర్‌సీని అమలుచేస్తాననటం ఆదివాసీలను తీవ్ర అభద్రతాభావానికి గురిచేశాయి.

సీఎం బీరేన్‌సింగ్, రాజ్యసభ సభ్యుడు లెక్షింబసంజో రహస్య సమాలోచనల ద్వారా రెండు మెయితీ తీవ్రవాద గ్రూపులను రెచ్చగొట్టి, మే నెలలో జరగబోయే విధ్వంసకాండకు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేశారన్నది స్థానికుల ఆరోపణ. అందుకు నిదర్శనాలు.. 1. ఆ తీవ్రవాద గ్రూపులు, పోలీస్ స్టేషన్ల నుంచి ఆయుధాలను సమకూర్చుకోవటం, 2. పోలీసుల కనుసన్నల్లోనే వాళ్లకు శిక్షణ ఇప్పించటం, 3. కుకీ తెగకు చెందిన డైరెక్టర్ జనరల్ (సీనియర్ ఐపీఎస్)ను బదిలీ చేయించటం, 4. ఆ తర్వాత సీనియరైన అతని తమ్ముని కాదని త్రిపురలోని ఐపీఎస్‌ను నియమించటం, 5. అమిత్ షా వచ్చి దయచేసి మీరు కొల్లగొట్టిన ఆయుధాలను తిరిగివ్వండని అభ్యర్థించి మిన్నకుండటం, 6. ఆయుధాలను కొల్లగొట్టిన మెయితీల గ్రామాలనొదిలేసి కుకీ ఆదివాసీల గ్రామాల్లో ఆయుధాలున్నవంటూ వారి ఇండ్లల్లో సోదాలు చేయించటం ఇవన్నీ బీరేన్‌సింగ్ మీది ఆరోపణలను రుజువు చేస్తున్నాయి. అంతేగాదు పోలీసుల మద్దతుతోనే హింసాకాండ విజృంభించిందని బీజేపీ ఎమ్మెల్యేలే బహిరంగంగా ఆరోపించారు. ఇంఫాల్‌లో 9 మంది ఎమ్మెల్యేల ఇండ్లపై జరిగిన దాడులకు భీతిల్లిన వాళ్లు 'ఈ బీరేన్‌సింగ్ సీఎంగా ఉన్నంతకాలం ఈ దాడులు ఆగవు బాబోయ్' అంటూ వాపోయారు. 2 నెలల్లోనే 375 చర్చీలు, పలువురు పాస్టర్ల ఇండ్లు, కార్యాలయాలను ధ్వంసం చేశారు. అయినా ఏమీ చేయలేక నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశాడు బీజేపీ ఉపాధ్యక్షుడు వన్మ్ చుంగ. 'మణిపూర్‌లో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. నా ఇల్లే తగలబడిందంటే, ఇక సామాన్యుల గతేంటి?' అని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి 'రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ వాపోయాడు. సీఎం బీరేన్‌సింగ్ వత్తాసుతో పోలీస్ కనుసన్నల్లోనే మణిపూర్ మండుతుంటే, ఇక ఈ మంటలు ఆర్పగలిగేవారు ఎవరంటూ పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు ఆక్రోశించారు. కాబట్టి భారతీయ సహోదరులారా! ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఎదురుచూడకండి. లేవండి, చేయీ చేయీ కలిపి నడుద్దాం! కర్ణాటకలో కుల, మత, పార్టీలకతీతంగా, వివిధ ప్రజాసంఘాలు సామాజిక శ్రేయోభిలాషులంతా కలిసినడిచారు. మత విద్వేష రాజకీయాలను నిరసించండని ప్రబోధిస్తూ కర్ణాటకను కాపాడుకున్నారు! వారి మార్గాన ఆసేతు హిమాచల పర్యంతం, మతవిద్వేష రాజకీయాలను నిరసిస్తూ మన దేశాన్ని మనమే కాపాడుకుందాం. మేలుకోండి భారతీయులారా, మేలుకో భారత్.

## పాత మంచిర్యాల లో గడప గడపకు పీ ఎస్ ఆర్



మంచిర్యాల టౌన్, ఆగష్టు 02, ప్రజాపాలన: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు పాత మంచిర్యాల లో గడప గడపకు పీ ఎస్ ఆర్ కార్యక్రమాన్ని బుధవారం డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ప్రతి గడప గడపకు వెళుతూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని చెప్పారు. కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చేస్తున్న సేవ కార్యక్రమాలను వివరించి చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తూన్న అవినీతిని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుంద ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ తీర్చుతమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో టేస్ట్ ఆఫ్ ఇండియా రెస్టారెంట్ బిల్డింగ్‌లో అగ్ని ప్రమాదం



మేడిపల్లి, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ మెయిన్ రోడ్ సమీపంలో టేస్ట్ ఆఫ్ ఇండియా రెస్టారెంట్ బిల్డింగ్ లో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి. ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు అర్పించాలని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, కాటి పల్లి రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద నిలయానికి ఆర్థిక చేయూత



మంచిర్యాల టౌన్, ఆగష్టు 02, ప్రజాపాలన: ఆనంద నిలయానికి ఆర్థిక సహాయం చేసిన కొండపాక జగధీశ్వర్ రిటైడ్ టీచర్. బుధవారం రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ఆద్వర్యంలో నడిచే ఆనంద నిలయం బిల్డింగ్ ముందు వర్షపు నీరు రాకుండా ఉ ఒడటం కొరకు ఐరన్ షెడ్ కావాలని జిల్లా వైస్ ఛైర్మన్ చందూరి మహేంధర్ కోరిన వెంటనే స్పందించి రూ. 25.000/- జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. అనంతరం ఆయన ను రెడ్ క్రాస్ సొసైటి తరుపున శాలువాతో సన్మానించారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకై ప్రతిపాదనలు సిద్ధం

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 2, ప్రజాపాలన :జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఐదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, మోతిలాల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి జిల్లా అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు లేని 100 శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కీలకమైనదని, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ప్రజలకు ఓటు వేసే విధానం తెలిసే విధంగా అవగాహన, శిక్షణ కొరకు జిల్లాలో 4 ఈ.వి.ఎం. అవగాహన కేంద్రాలను జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో, చెన్నూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో, బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో, మంచిర్యాల తహశీల్దార్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ.వి.ఎం. సంచార అవగాహన కేంద్రం ద్వారా జిల్లాలోని 3 నియోజకవర్గాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, సంచార అవగాహన కేంద్రంపై జూలై 22వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కార్యచరణ అందించడం జరిగిందని, తదనుగుణంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎన్నికల డి.టి. శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బీసీ యువజన జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్



ఆసిఫాబాద్ జిల్లా (సిర్పూర్ (టి)ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాణం నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం, జరిగిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని సిర్పూర్ (టి) మండల ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రణయ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 2వేల ఎకరాలు పంట నీట మిగిలిందని, 48 ఇండ్లు నేలమట్టం అయ్యాయని అన్నారు. ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి వాగులో ఇద్దరు గల్లంతయ్యారని, వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు వారి ఆచూకీ దొరకలేదన్నారు. ఇంకా వరదల్లో గల్లంతయిన వాళ్లు ఇంకా లెక్క తేలలేదని, ప్రకృతి చేసిన ఉ ద్యంశానికి అమాయకపు రైతు నోట్లో మట్టి అడ్డదని, పంట నష్టపోయిన రైతులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారని, నీతి పరివాహక ప్రాంతాల్లో ఉన్న చేనులు చెరువులను తలపిస్తున్నాయన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ 50వేల నష్టపరిహారం అందజేయాలని, వరదల్లో గల్లంతై ప్రాణ నష్టం చెందిన కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ఆస్తినష్టం, ఇల్లు కూలిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బిసి యువజన సంఘం నాయకులు కోటేష్, వెంకటేష్, సునీల్, సాయి కృష్ణ, నరేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: డీటీఓ కరుణాశ్రీ కు వినతి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 2 (ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని బుధవారం జిల్లా ఖజానా అధికారి డిటిఓ కరుణాశ్రీ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్, వాంకిడి, ట్రెజరీల నుండి ప్రతి నెల మంజూరయ్యే పెన్షన్ పుస్తక ప్రతిని యూనిట్లకు అందజేయాలని, మరణించిన ప్రతి విశ్రాంత ఉద్యోగులకు దహన సంస్కారాలకు ఇచ్చే డబ్బును చనిపోయిన రెండు రోజుల్లో అందించాలని అన్నారు. వారికి రావలసిన బకాయిలన్నీ నిజమైన కుటుంబ సభ్యులకు మాత్రమే అందజేయాలని, ఒంటరి పెన్షన్ మరణిస్తే చట్ట ప్రకారం హక్కుదారులకు మొత్తం సొమ్ము అందించాలన్నారు. వాంకిడి, ఆసిఫాబాద్, కాగజ్నగర్, సిర్పూర్, పరిధిలోని పెన్షనర్లకు ఆరు మాసాలకు ఒకసారైనా "ఆవేర్ నెస్" కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో విశ్రాంత జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, కార్యదర్శి గుర్రాల వెంకటేశ్వర్లు, ఆసిఫాబాద్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శి రమేష్,శంకరయ్య,సభ్యులు రాజేశ్వర్, సుభాష్ సింగ్, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం




చేవెళ్ల ఆగస్టు 2,(ప్రజాపాలన ): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజక వర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం అన్నారు. బుధవారంచేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కార్యక్రమానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్న వసంతం మద్దతు తెలిజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లోరాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ ప్రభుత్వం .వచ్చిన వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పచ్చదనం పెరగడానికి గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ ఎంతో ఉందని అయినప్పటికీ ప్రభుత్వం వారి శ్రమను గుర్తించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గ్రామపంచాయతీ మండల నాయకులు కృష్ణ, సుధాకర్ , మహిళా నాయకురాలు ప్రమేల , లక్ష్మిలి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు..

## ఈనెల 6న పద్మశాలి కార్యవర్గ ప్రమాణ స్వీకారం: ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు ఆహ్వానం



అసిఫాబాద్ జిల్లా ఆగస్టు 2 (ప్రజాపాలన,ప్రతినిధి : కుల సంఘాల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఈనెల 6న జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్ లో నిర్వహించనున్న పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం పద్మశాలీ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘం అంటే అందరిని సంఘటితం చేయడంతో పాటు కులకట్టుబాట్లను భావితరాలకు తెలిసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వాంకిడి ప్రాంతంలో పుట్టిన కొండ లక్ష్మణ్ బాపు తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం పోరాటం చేసిన మహానీయుడి వర్గం చాల గొప్పదన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావుకు సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా ఆంజనేయులు,రాష్ట్ర నాయకుడు గుండా శంకర్, ఉమ్మడి జిల్లా మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు ఇరుకుల్లా మంగ, మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగయ్య, శ్రీకాంత్, పట్టణ ప్రధానకార్యదర్శి చందు, యువజన సంఘం అధ్యక్షుడు జంజిరాల సంజీవ్, మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి విజయ, సునీత నాయకులు శ్రీకాంత్, చిప్ప సురేష్, శైలేందర్, తిరుపతి. మధుకర్, తేలి మోహన్, శ్రీనివాస్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆపేస్తున్న అధికార పార్టీ నేతలు..

### బాసటగా నిలిచిన డాక్టర్ మట్టా రాగమయి..



తల్లాడ(కల్లూరు), ఆగస్టు 2 (ప్రజాపాలన న్యూస్): ఖమ్మం జిల్లా కల్లూరు బుదవారం,,పెరువంచ,, గ్రామంలో 40 డబుల్ బెడ్ రూముల గృహములు మంజూరీ అయిన సంగతీ విధితమే. ఈ గృహములు ఏటువంటి సౌకర్యములు కల్పించలేదు అనే సమచారం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యమ్ యల్ ఏ అభ్యర్థి డాక్టర్ మట్టా దయానంద్ బాధితుల నుండి వివరాలు సేకరించి సమ్మందిత అధికారులతో చరవానిలో 5 రోజుల క్రితం నమస్యలు విన్నవించడం జరిగిందీ. ఇదే సంఘటనా మనసులో నిక్షిప్తం చేసుకునీ కక్ష కట్టి స్థానిక ప్రజా ప్రతినిధి భర్త అగ్రవర్ణాలు అహంకారంతో రెండూ పడకల గృహములు నీటి వసతి మట్టీ తోలకాలు, వీదీ లైట్లు, సైడ్ కాల్వలు, అభివృద్ధి పనులు నిలిపివేసి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రశ్నించే వ్యక్తులను, గ్రామస్తులను అనేక విధాలుగా బెదిరిస్తున్నారు,అంటూ పాత్రికేయులతో సంక్షేమంలో ఆవేదనలు వ్యక్తం చేసినా బాధిత గ్రామ ప్రజలు స్థానికులు.స్థానిక గ్రామ కార్యదర్శి పుల్లారావునూ పాత్రికేయులు చర్వనిలో వివరణ కోరగా పొంతన లేని సమాధ్హాలు అందించి తక్షణమే గ్రామస్తులకు నీటిని విడుదల చేయడం విశేషం.పై సమస్యలు పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్న డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ గ్రామస్తులకు బాసటగా నిలిసీ చేయుతను అందించారు. అన్యాయం జరిగితే అర్ధరాత్రి అయినా వారి కష్టాల్లో నిలబడతాము అంటూ బరోష నందించిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు , యస్ టి, సేల్ అధ్యక్షుడు. భూక్యా, శివకుమార్, నాయక్.భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు పరిమి భరత్ .మట్టెల రవీంద్రా.కొండపల్లి మురళి.షేక్ సైదులు.బడుగు వెంకటేశ్వరరావు. గాదె కిరణ్ గారు.నీలపాల గోపాలరావు. తదితరులు పాల్గొన్నారు.

## 108, 102 వాహనాలు ప్రారంభించిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో, ( నిర్మల్ ), ఆగష్టు 02, ప్రజాపాలన: 108, 102 వాహనాలను రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి. బుధవారం ప్రారంభించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ఎమర్జెన్సీ సేవలను రాష్ట్ర ప్రభుత్వం మరింత పటిష్ఠం చేయడానికి నిర్మల్ జిల్లా కు కొత్తగా మరో 04 వాహనాలను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. స్థానిక ఫైర్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 102 అమ్మ ఒడి అంబులెన్స్లు 3, 108 ఏమర్జెన్సి వాహనం 1 మొత్తం 4 కొత్త వాహనాలను అందుబాటులో ఉంటాయని అన్నారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం స్వాగతిస్తున్నాం




మధిర ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి :టీఎస్ ఆర్టిసి ను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలని ఇటీవల లితెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లి తీసుకున్న నిర్ణయాన్ని టి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ స్వాగతిస్తుంది ఈ సందర్భంగా ఎంప్లాయిన్ యూనియన్ మాట్లాడుతూ. ఇదే విషయంపై ఈ యు రాష్ట్ర కమిటీ స్వాగతిస్తూనే అనేక విషయాలను రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచటం జరిగింది. ప్రధానంగా ఇట్టి విలీన సమస్యపై 2019లో 55 రోజులు సమ్మె చేసి 36 మంది ఆర్టీసీ కార్మికులు బలిదానం కావడం జరిగింది. వారందరి త్యాగాల ఫలితంగా ఎట్టకేలకు 4 సంవత్సరాల తదనం తరం ఇట్టి నిర్ణయం వెలువడింది ఈ ఫలితాన్ని బలిదానం చేసిన కార్మికులకు అంకితమిస్తూ ఈ సందర్భంగా వారి త్యాగాలను వేమంతా ప్రత్యేకంగా స్మరించుకోవడం జరిగింది 2019 సందర్భంగా ఆనాటి,నేటి లిముఖ్యమంత్రి కెసిఆర్ సశేమీర అని నేడు అకస్మాత్తుగా ప్రకటన చేయటం ఒకవైపు సంతోషం మరొకవైపు భయాందోళనగా ఉన్న మాట నగ్నసత్యం. రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని కాలయాపన చేయకుండా త్వరితగతిన కార్మికులు ఆశించే పద్ధతిలో సకాలంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం అనేక సంవత్సరాలు నుండి అనేక సమస్యలతో. పెండింగ్లో ఉన్న సమస్యల ఆర్టిసి ఆస్తుల పరిరక్షణ, కార్మికుల పని భారం తగ్గింపు, ఉద్యోగు భద్రతకు సంబంధించిన సమస్యల పరిష్కారం గురించిసంస్థలో ఉన్నటువంటి అన్ని కేటగిరీల వారికి ప్రమోషన్లు కల్పిస్తూ ఖాళీలను పూర్తి చేయుటగురించి. ప్రభుత్వం నియమించే కమిటీలు యూనియన్ నాయకులకు తప్పనిసరిగా ప్రాతినిధ్యం కల్పించడం తదితర పెండింగ్ సమస్యలన్నింటిని విలీన ప్రక్రియకు ముందుగానే పూర్తి చేసి తద్వారా కార్మికులకు సక్రమమైన న్యాయం జరుగుతుందని భావిస్తూన్నాము. ఆంధ్రప్రదేశ్ విలీన ప్రక్రియ జరిగిన సందర్భంలో ఏపీ ఆర్టీసీ కార్మికులకు ఒకటి నాలుగు 2017 వేతన సవరణ జరిగిన విషయాన్ని గమనించ కోరుతున్నాము తదుపరి వెంటనే ఏపీ లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జరిగిన వేతన సవరణ సందర్భంగా ఏపీ ఆర్టీసీ ఉద్యోగులకు తిరిగి వారితోపాటు సమానంగా వేతన సవరణ జరిగింది. పైగా మాస్టర్ పే స్కేలుగా ఏపీ ఆర్టీసీ ఉద్యోగులు పొందుతున్నారు తిరిగి వారు 2023 కు సంబంధించినటువంటి 12వ వేతన వేతన సవరణ పొందుటకు ఎదురు చూస్తున్నారు. కానీ టిఎస్ఆర్టిసి కార్మికులుగా వేము 2017, 2021 వేతన సవరణలకు నోచుకోలేదు కావున రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన పరిశీలన జరిపి 2 వేతన సవరణల ప్రక్రియను పూర్తి చేసి పెండింగులో ఉన్న ఆర్థిక మరియు కార్మిక సమస్యలను పరిష్కారం చేసి, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినటువంటి వేతన సవరణ ఫలితాలన్నింటినీ ఆర్టీసీ కార్మికులకు వర్తింపచేస్తూ విలీన సందర్భంలో టిఎస్ఆర్టిసి కార్మికులకు ఏ రకమైన నష్టం జరగకుండా హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాము.లితెలంగాణ కోసం ముందు వరుసలో ఉండి పోరాటం చేసినలి ఆర్టీసీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుకుంటు, గత హామీలలా కాకుండా ఇట్టి నిర్ణయాన్ని ఎలాంటి అనుమానం లేకుండా సకాలంలో పూర్తిచేయాలని మరోసారి వారు తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలును మధిరలో హాల్ట్ ఇవ్వాలి: వాసిరెడ్డి రామనాథం



మధిర రూరల్ ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం మరియు మధిర స్టేషను అమృత్ భారత్ పథకం కేంద్రం నిధులు 50 కోట్ల 8 లక్షల కేటాయించటం తెలుగుదేశం పార్టీ తరపున హర్షం వ్యక్తం స్టేషన్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఖమ్మం మరియు మధిర రైల్వేస్టేషన్ లను అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం స్టేషన్కు ఒక్కంటికి 25.4కోట్లు ఇవ్వటం వల్ల రెండు ఆగస్టు ఉత్తర్వులు ఉత్తర్వులు ఇవ్వటం పట్ల ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన చేయటమైనది గతంలో ది 15ఒకటి 2023 మధిర రైల్వే స్టేషన్ ను అభివృద్ధి గావించి వందే భారత్ రైల్వే కు స్టాప్ నిలుపుదలకుఇ వ్వాలని వందేభారత్ ను 15 ఒకటి 2023 తాత్కాలికంగా ఆపినప్పుడు అప్పుడు వచ్చిన రైల్వే ఉన్నతాధికారి కి తెలుగుదేశంపార్టీ తరపున డాక్టర్ రామనాథం చెరుకూరి కృష్ణారావు తదితరుల వినతి పత్రాన్ని సమర్పించారు వందే భారత్ ఎక్స్ప్రెస్ కు స్టాప్ ఇవ్వాల ని నాయకులు ప్రకటనలో కోరారు

## పలు చోట్ల వైద్య శిబిరాలు

### కండ్ల కలకావ్యాధి పై అవగాహన



మధిర రూరల్ ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీహెచ్సీవైద్య లు డా పృథ్వీ మరియు పారా మెడికల్ బృందం సమూయుక్త గా మండల పరిధి మహాదేవ పురం మధిర సాయి బాబా గుడి దగ్గర లో మధిర బీసీ గర్ల్స్ హాస్టల్ ఎస్టి గర్ల్స్ హరిజన వాడ ఎర్యాల్లో వైద్య బృందం చే సీజనల్ వ్యాదు లు కండ్ల కలకానివారణ గురించి వివరించి తగిన మందులు ఇచ్చి నారు ప్రతి విద్య ర్థిని లు వ్యక్తి గత పరి శుభ్రత కల్గి ఉండాలి అని సరి ఐనా పోస కా అహర%శీ% తీసుకో వాలి అని చూచినారు. ఈ కార్యక్రమం లో వార్డు14వార్డు కౌన్సిలర్ వంకాయలు పాటి వెంకాటనాగేశ్వరావు మున్సిపాల్ కమిషనర రమాదేవి పల్లె దావా ఖానా వైద్య రాలు డా హేమలత సుబ్బ లక్ష్మి ఆరోగ్య గోవింద్ హాస్టల్ వెలల్ ఫె ర్ అధికారులు ఆరుణ శృతి లు వ విజయ కుమారి లక్ష్మి గుర్రం శ్రీనివాస్ ఆశ అంగన్వాడీ లు పద్మ లత ఆశ కార్యకర్తలు ఆయా ప్రాంత పెద్దలు మహాదేవపురం హెల్త్ క్యాంపు లు సర్పంచ్ బంగారమ్మ పల్లె దావఖన వైద్య బృందం ఐశ్వర్య విజయపాల్గొన్నారు

## పశువులకు కాలికుంటు వ్యాధినివారణ టీకాలు



లక్షటీపెట్ , ఆగస్టు 02, ప్రజాపాలన: పశువులకు సిజంలో వచ్చే వ్యాధులకు తప్పక టీకాలు వేయించాలని పోతపెల్లి పశు వైద్యదికారి శ్వేత అన్నారు. బుధవారం అంకత్ పల్లి కొత్తూర్ వెంకట్రావు పెట్ లోఏర్పాటు చేసిన పశువైద్య శిబిరం ఆమె పాల్గొని మాట్లాడాతు సుమారు 342 పశువులకు కలుకుంటి నట్టల నివారణ టీకాలు వేశామనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకత్ పల్లి సర్పంచ్ గణవెని శైలేజ పశువైద్య సిబ్బంది స్వామి గంగమల్లు అనిల్ నందగోపాల్ స్వాతి ఇజాస్ పశుపోషకులు పాల్గొన్నారు .

## విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సుకు బయలుదేరిన చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు



చేవెళ్ల :(ప్రజాపాలన) ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం నిర్వహించబోతున్న మాదిగల విశ్వరూపం విజయవంతం చేయడం కోసం జరిగే సన్నాహక సదస్సు కోసం మహేశ్వరం లో గల పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాలు బయలు దేరిన చేవెళ్ల నియోజకవర్గ నాయకులు ఈ సదస్సు లో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి శివ శంకర్ మాదిగ.ఎ%శీ% ఎస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ భానుప్రసాద్ఎం.ఎస్ ఎఫ్ చేవెళ్ల కన్వీనర్ వంశీ,నాయకులు శ్రీనివాస్,సతీష్,ప్రవీణ్,శ్రీనివాస్,నాగేష్, మనోజ్,శ్రీకాంత్,దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా నియమితులై, బాధ్యతలు స్వీకరించిన ఇస్లావత్ నమ్య నాయక్ ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్, డివిజన్ అధ్యక్షులు, కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ ను సన్మానించి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పగడాల బాలరాజ్, కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షులు, ఎస్వి కాలనీ అధ్యక్షులు రాధాకృష్ణ రావు, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు శంకరాచారి, బండారి మల్లేష్, బాల్ రెడ్డి గారునరసయ్య, గంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి సహకరించండి : సీఎంకు విజ్ఞప్తి చేసిన వైద్యనాథ ఆలయ నిర్వాహకులు కిషన్




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): కాకతీయుల కాలంలో నిర్మించి ఎంతో ప్రాశస్త్యం కలిగిన స్టేషన్ గన్ పూర్ లోని భైరవ గుట్టలోని పురాతన వైద్యనాథ ఆలయాన్ని పునర్నిర్మించాలని ఆలయ నిర్వాహకులు కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్ కు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓరుగల్లుని పాలించిన కాకతీయ రాజులు ఈ ఆలయాన్ని నిర్మించారని చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలను ఆ వైద్యనాథుడే రక్షించాడని అన్నారు. వరద నీటితో నిండిన ప్రాజెక్టు గేట్లు తెరుచుకోకపోవడంతో ప్రభుత్వ అధికారులు సైతం ఆందోళనకు గురవుతున్న వేళ ప్రజలంతా భగవంతుని ప్రార్థించడంతో స్వల్ప ప్రయత్నంలోనే గేట్లు తెరుచుకున్నాయని అన్నారు. అంతటి మహత్యం కలిగిన వైద్యనాథుడి ఆలయాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. వందల ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయం పూర్తిగా శిథిలమై కేవలం లింగాకారం మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. పురాతన ఆలయాలకు పునర్జీవనం కల్పిస్తున్న ప్రభుత్వం ఈ ఆలయాన్ని సైతం పునర్ నిర్మించాలని కోరారు.

## తల్లిపాల వారోత్సవ వేడుకలు



ఎర్రుపాలెం ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెంమండలం పరిధిలో బనిగండ్లపాడు గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల దినోత్సవాన్ని ఐ సి డి ఓ సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తారీఖు నుండి 7వ తారీఖు వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, బిడ్డ పుట్టిన సంవత్సరం వరకు తల్లిపాలు పట్టించాలని, ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, పిల్లలకు రోగాలు రాకుండా ముర్రుపాలు కాపాడతాయనీ నవజాతి శిశు మరణాలు నివారించవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. బిడ్డ పుట్టిన నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం కొనసాగించాలని ఆమె తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ రాకుండా ఉంటాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, అంగన్వాడి టీచర్లు తల్లిపాల వారోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. పిల్లలకు కొత్తగా వచ్చిన ఫ్రీ స్కూల్ కిట్టును సర్పంచ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టాఫ్ సిహెచ్ఓ కాంతమ్మ, పీహెచ్ ఎన్ రాణి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ దేశంలోనే నెంబర్ వన్

## మంత్రి చామకూర మల్లారెడ్డి





మేడిపల్లి, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరం దేశంలోనే నెంబర్ సిటీ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ప్రజా రవాణను మెరుగుపర్చాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం దేశంలో ఒక చారిత్మాత్మక నిర్ణయం అన్నారు. నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ కనస్ట్రక్షన్ సౌజన్యంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఇందిరానగర్ లో మహిళలకు కుట్టు మిషన్లను మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 26 కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ , సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మల్లారెడ్డి. అనంతరం మెట్రో విస్తరణ, టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు సీఎం కేసీఆర్ చిత్రాపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ నలుదిక్కులా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. సుమారు రూ. 69వేల కోట్ల నిధులతో మెట్రోను విస్తరించి ప్రజా రవాణాను మరింత మెరుగుపర్చేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయం అన్నారు.

దీంతో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజలు సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ ఈస్ట్ ప్రాంతంలో ఉప్పల్ నుంచి బీబీ నగర్ వరకు మెట్రోను విస్తరించడం వలన ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆకాంక్షించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వలన వేల మంది ఆర్టీసీ కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప మానవతవాది అని మంత్రి మల్లారెడ్డి కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ హైవేపై నిర్మిస్తున్న కారిడార్ పనులు ఐదేండ్లు అయినా 50శాతం కూడా పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి ఏనాడు కూడా ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ గురించి మాట్లాడలేదన్నారు. కానీ ఇటీవల చూసేందుకు వచ్చాడని ఎద్దేవ చేశారు. కానీ తనతో పాటు మేయర్ వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్ ను కలిసి ఈ రోడ్డు దుస్థితిని వివరించామని, వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్ నిధులతో రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఇస్లావత్ నమ్య నాయక్, కార్పోరేటర్లుదొంతిరి హరిశంకర్ రెడ్డి, కౌడే పోచయ్య, కో ఆప్షన్ సభ్యులు రాందాస్ గౌడ్, నాయకులు బండి సతీష్ గౌడ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మళ్లీ సెంటిమెంటే అస్త్రం..!

హైదరాబాద్, ఆగస్టు 2, :తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలించి దాదాపు పదేళ్లు అవుతోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ముచ్చటగా మూడసారి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. మరికొన్ని నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 10 సంవత్సరాల పాటు అధికార పార్టీగా, బీఆర్ఎస్ గత దశాబ్దంలో దాని పనితీరు ఆధారంగా ఓట్లను కోరుతుందని భావిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం ''తెలంగాణ సెంటిమెంట్‌ను'' ప్రయోగించి ఓట్లు అడుగుతున్నట్లు కనిపిస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌కు గట్టి సవాల్ ఎదురవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే బీఆర్ఎస్ తన తనదైన శైలిలో మళ్లీ గెలుపు జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్, జి కిషన్ రెడ్డి నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఆంధ్రా నాయకులైన ఏపీ మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ "తెలంగాణ సెంటిమెంట్" ను ప్రేరేపిస్తోంది. తెలంగాణ మంత్రులు టి హరీష్ రావు, కెటి రామారావు వంటి బీఆర్ఎస్ అగ్రనేతలు ప్రసంగించిన అన్ని సమావేశాలలో చంద్రబాబు,




కిరణ్ కుమార్ రెడ్డిల పేర్లను తప్పకుండా ప్రస్తావిస్తున్నారు. రేవంత్ 'గురువు' చంద్రబాబు నాయుడు అని, కిషన్ రెడ్డి 'గురువు' కిరణ్ కుమార్ రెడ్డి అని అంటున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు ఈ పార్టీలను ఎన్నుకుంటే తెలంగాణకు మరోసారి నష్టం వాటిల్లుతుంది, ఎందుకంటే చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి తమ 'శిష్యులు' రేవంత్, కిషన్ రెడ్డిల ద్వారా తెలంగాణను పాలిస్తారని చెబుతున్నారు. తెలంగాణా వ్యతిరేకులు అయిన చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డిలపై తెలంగాణ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని, తెలంగాణ మళ్లీ తమ చేతుల్లోకి వెళ్లకుండా చూడాలని హరీష్, కేటీఆర్ కోరుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నాయుడు, రెడ్డిల పేర్లను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌కు లాభాలు అందిస్తాయో లేదో చూడాలి

**ఆర్టీసీ విలీనం.. అందులో భాగమేనా..?**

నాలుగు సంవత్సరాల క్రితం 48,000 మందికి పైగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు రాష్ట్ర రవాణా శాఖలో కార్పొరేషన్‌ను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 5 నుండి 52 రోజుల పాటు నిరవధిక సమ్మె చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. ఆర్టీసీ ఉద్యోగులను, కార్మికులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఉద్యోగులపై నిప్పులు చెరిగిన కేసీఆర్ వారిని సర్వీసు నుంచి తొలగించే స్థాయికి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం అసాధ్యమని ఆయన ప్రకటించారు. "ఈ భూమి ఉన్నంత వరకు మేము అలాంటి నిర్ణయం తీసుకోము," అని అతను వారికి గట్టిగా చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకూడదని మంత్రివర్గం గట్టిగా నిర్ణయించిందని, ఒకసారి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటే ఎవరూ మార్చలేరని కేసీఆర్ అన్నారు. "ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ఇతర కార్పొరేషన్ల ఉద్యోగుల నుంచి కూడా ఇదే డిమాండ్ వస్తుంది. ఇలా చిన్నవి, పెద్దవిగా 91 కార్పొరేషన్లు ఉన్నాయి. ఆర్టీసీని ఉదాహరణగా చూపిస్తూ వారు కూడా ఇదే డిమాండ్‌తో ముందుకు వస్తారు. మేము వాటిని తిరస్కరిస్తే, వారు కోర్టుకు వెళతారు. అదే కోర్టులు తమ తప్పులను ఎత్తి చూపుతాయి. కాబట్టి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రసక్తే లేదు" అని ఆయన స్పష్టం చేశారు. కానీ అదే ముఖ్యమంత్రి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ కలం పోటుతో నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్ ప్రతిపాదించిన వెంటనే ఎలాంటి చర్చ లేకుండానే కేబినెట్ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్‌కు లాభం చేకూరేనా! కేసీఆర్‌పై విరుచుకుపడ్డ అదే ఉద్యోగులు ఇప్పుడు ఆయన చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నారు. అయితే కేసీఆర్ మనసులో హఠాత్తుగా ఈ మార్పు ఎందుకు వచ్చిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర అసెంబ్లీకి మరో మూడు లేదా నాలుగు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే భారత రాష్ట్ర సమితి చీఫ్ ఆర్టీసీ ఉద్యోగులతో సహా వివిధ వర్గాల ప్రజలను విలాసపరిచే ఏ అవకాశాన్ని వదులుకోకూడదనుకుంటున్నారని, ఒక్క ఓటు కూడా పోగొట్టుకోవడం ఆయనకు ఇష్టం లేదని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు నగరంలో ఆర్టీసీకి చెందిన ఖరీదైన భూములు, ఇతర ఆస్తులపై బీఆర్ఎస్ నేతలు కన్నేసినట్లు కూడా చర్చ జరుగుతోంది. ఆర్టీసీ కార్పొరేషన్‌గా ఉన్నంత కాలం ఇలాంటి ఆస్తులను కేసీఆర్ నేరుగా ఏమీ చేసే అవకాశం ఉండదు. అది ప్రభుత్వంలో విలీనమైతే, రెండో వ్యక్తి (ప్రభుత్వం) ఆస్తులపై హక్కులను పొందుతుంది.

## మండల నూతన తాసిల్దారుగా పున్నమ్ చందర్



బోనకల్ , ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి : బోనకల్ మండల నూతన తహసిల్దారుగా ఏ .పున్నమ్ చందర్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ పున్నమ్ చందర్ మాట్లాడుతూ మండల ప్రజలకు సేవలు అందించేందుకు ముందుంటానని అన్నారు. ప్రజల సమస్యలు అవసరాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిప్యూటీ తాసిల్దార్ సంఘ శ్వేత, ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్, సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వినాయకుడి గుడిలో అన్నదానం



మధిర ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లోని వినాయక గుడి లో దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమంలో ఈరోజు దాత కయ్యూరు జయరాంరెడ్డి ధర్మపత్ని సుభాషిని వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దాతలుఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ శంకరాచారి పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు, జయరాం రెడ్డి, సుభాషిని బాలు, తదితరులు పాల్గొన్నారు

## అమృత్ భారత్ పథకంలో మధిర రైల్వే స్టేషన్ ఎంపిక



మధిర ఆగస్టు 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మధిర రైల్వే స్టేషన్ అభివృద్ధి కి నిధులు కేటాయించిన ప్రధాని నరేంద్రమోడీ ధన్యవాదములు బిజెపి నాయకులు అమృత్ భారత్ పథకం లో మధిర రైల్వే స్టేషన్ ఎంపిక సందర్భంగా మధిర రైల్వే స్టేషన్ సందర్శించిన బీజేపీ నాయకులుఈరోజు మధిర రైల్వే స్టేషన్ సందర్శించిన బీజేపీ నాయకులు,రైల్వే స్టేషన్ అధికారులను కలసి ఈనెల 6వ తేదిన అభివృద్ధి పనులకు డిల్లీ నుండి వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్న ప్రధాని నరేంద్రమోడీ కార్యక్రమం మధిర రైల్వే స్టేషన్ 2 వ నెంబర్ ప్లాటఫారం నందు, ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు, ప్రారంభం కార్యక్రమ వివరాలు అడిగి తెలుకోవటం జరిగింది,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 39రైల్వే స్టేషన్ లు గుర్తించి మొదటి విడతగా 21రైల్వే స్టేషన్ ల అభివృద్ధి కి 891 కోట్లు కేటాయించి, మధిర రైల్వే స్టేషన్ కు 25,4 కోట్ల కేటాయించి తెలంగాణ లో రోడ్లు, నేషనల్ హైవేలు రైల్వేలు, ప్రజా అవసరాలు గుర్తించి అభివృద్ధి కి నిధులు కేటాయిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ సమాజం మద్దతు గా నిలవాలని కురుకుంటూ, తెలంగాణ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న మోడీ గారికి మరొకసారి ధన్యవాదములు తెలుపుతున్నాం,ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్, లిఏలూరి నాగేశ్వరరావులి, జిల్లా కార్యదర్శి, లిచిలువేరు సాంబశివరావులి, జిల్లా అధికార ప్రతినిధి, లిరామిశెట్టి నాగేశ్వరరావులి, పట్టణ అధ్యక్షులు, లిపాపట్ల రమేష్‌లి, జిల్లా కార్యవర్గ సభ్యులు, లికుంచం కృష్ణారావు, మర్శకట్ల స్వర్ణకర్‌లి, పట్టణ ఉపాధ్యక్షులు, లిమాదిరాజ్ సాయిరామ్, మరియు, రైల్వేఅధికారులులి,బీజేపీ కార్యకర్తలు,పాల్గొన్నారు

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత



మధిర రూరల్ ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మధిరతాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రూరల్ గ్రామపంచాయతీలో భారత ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం మరియు వీ వీ ప్యాట్ సంచార ప్రదర్శనలో ఓటు హక్కు ఆత్కూరు గ్రామంలో వినియోగించుకున్న గ్రామంలో ప్రజలు ప్రజాప్రతినిధులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం మరియు వీ.వీ ప్యాట్ సంచార ప్రదర్శన పై సంతృప్తి వ్యక్తం చేస్తూ 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని రాబోవు ఎన్నికలు ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలిని సూచించారు ఈ కార్యక్రమంలో.తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీలో పలు కుటుంబాల చేరిక

**పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన లింగాల కమల్ రాజు, కొండబాల కోటేశ్వరరావు**



బోనకల్, ఆగస్టు 2 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాల వారు జిల్లా పరిషత్ చైర్మన్,లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. చేరిన వారిలో ఇరుగు యేసుపాదం, కన్నెపోగు మల్లేష్,రాయల పాపయ్య, రాయల నవీన్ ఆదూరి నగేష్, ఆదూరి రమేష్,ఆదూరి రాధాకృష్ణ, ఇరుగు సురేష్,తోటపల్లి వజ్రమ్మ,జట్టెం రాజకుమార్,గుద్దటి కిషోర్, నల్లమల కృష్ణరాజ్,తోటపల్లి పీటర్,చేపలమడుగు రవీందర్, చేపలమడుగు రాకేష్, చెరకూరి ఉపేందర్,బంక వెంకటి ఇరుగు మైసయ్య,దారెల్లి రాధా, నల్లమల రామచంద్రారావు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ గోవిందపురం గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వద్దు-గ్రామపంచాయతీ ముద్దు




చేవెళ్ల:(ప్రజాపాలన) గౌరవనీయులు ఎమ్మెల్యే, ఎంపీ ప్రకటించిన చేవెళ్ళ మున్సిపాలిటీలో కలిపే గ్రామపంచాయతీల ప్రజలు పెద్దయెత్తున చేవెళ్ళ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న జనరల్ బాడీ మీటింగ్ ముట్టడించారు అలాగే తమ గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలో కలపకుండా తీర్మానం చేయాలని గౌరవ ఎంపీపీ,ఎంపీడీఓలకు వినతిపత్రం సమర్పించారు తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యానారాయణరెడ్డి మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణ చెయ్యాలని కొత్తగా జిల్లాలు మండలాలు గ్రామపంచాయతీలను చేస్తున్న ప్రభుత్వం కొత్తగా అన్నిగ్రామాలను కలిపి చేవెళ్ళ మున్సిపాలిటీ చేస్తామనడం విడ్డురం అన్నారు చేవెళ్ళను మున్సిపాలిటీ చెయ్యడా నికి మాగ్రామాల ప్రజలకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ చేవెళ్ళ మున్సిపాలిటీలో మాపదిగ్రామాలను కలుపొద్దని అన్నారు మున్సిపాలిటీలో కలిపితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు చాలా ఇబ్బంది పడతారు అన్నారు. అలాగే మున్సిపాలిటీ అయితే ఇంటిటాక్స్ పెరుగుతాయని ఉపాధిహామీ పథకం రద్దవుతుందని చుట్టుపక్కల గ్రామాలలో సుమారు ఆరువేలమంది జాబ్ కార్డు ఉండీ ఉపాధి అవకాశాలు కోల్పోతారని అన్నారు గ్రామాల ప్రజల మాటలు పట్టించుకోకుండా చేవెళ్ళ మున్సిపాలిటీలో చుట్టుపక్కల గ్రామాలను కలిపి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దనిఅన్నారు. ఈకార్యక్రమంలో దామరగిద్ద మాజి సర్పంచ్ మధుసూదన్ గుప్తా, పామేన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి ,ఇబ్రాహీంపల్లి సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి,దేవుని ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ చెంద్రయ్య,పామేన సొసైటీ డైరెక్టర్ రాములు పదిగ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మానసిక వికలాంగురాలిని హక్కున చేర్చుకున్న ఆర్కే ఫౌండేషన్



మధిర ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం మండలం జమలాపురం ఆర్చి దగ్గర నుండి పెద్ద గోపవరం వెళ్లే రహదారిలో మతిస్థిమితం లేని మానసిక వికలాంగురాలు రోడ్డు మీద నడుచుకుంటూ ఏడుస్తూ వెళుతుండగా చూసిన స్థానికులు సోషల్ మీడియాకు సమాచారం అందజేశారు. వెంటనే ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు శ్రీ చారుగుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి ఆర్కే ఫౌండేషన్ వారికి తెలియజేయగా వెంటనే దోర్నాల జ్యోతి రామకృష్ణ సుదర్శన్ జమలాపురం వెళ్లి చూడగా ఆమె కనిపించలేదు. చుట్టుపక్కల వారిని విచారించగా మధిర వైపు బస్సులో వెళ్లినట్లు తెలియజేశారు. వెంటనే ఆర్కే ఫౌండేషన్ వారు మధిర బస్టాండ్ కు వస్తుండగామతిస్థిమితం లేని మానసిక వికలాంగురాలు అయిన యువతి బస్టాండ్ లో ఏడుస్తూ ఉండగా ఆర్టీసీ డిపో మేనేజర్ దేవదానం సదరు యువతిని విచారించగా ఎర్రుపాలెం నుండి వచ్చిన ఆర్టీసీ బస్సులో ఎక్కి మధిర బస్టాండు ఆవరణలో దిగినట్లు తెలిపింది. పరిస్థితి గమనించిన మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ దేవదానం ఆర్కే ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు. వెంటనే ఆర్టీసీ బస్టాండుకు ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ దోర్నాల జ్యోతి రామకృష్ణ చేరుకొని సదరు మతిస్థిమితం లేని మానసిక వికలాంగురాలిని ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించారు. ఈ సందర్భంగా సమాచారం అందుకున్న వెంటనే తక్షణం స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని వారికి తగిన సహాయం అందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ వారి సేవలను మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రశంసల జల్లు కురిపించారు.

## పీర్జాదిగూడ నూతన కమిషనర్ నమ్య నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మంజుల రవీందర్



మేడిపల్లి, ఆగస్టు 2 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా నియమితులై, బాధ్యతలు స్వీకరించిన నమ్య నాయక్ ను 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన విహారిక కాలనీ అధ్యక్షులు ఎస్ సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు దంతూరి వెంకటేష్ గౌడ్, డివిజన్ యూత్ అధ్యక్షులు బి సుమిత్ పాల్ రెడ్డి, కాలనీవాసులు.



# ‘జైలర్’ కుర్రాడు కాదు తాతగారు...!



తమిళ్ సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమా వచ్చే వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఈ మధ్య కాలంలో రజినీకాంత్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోవడంలో విఫలం అవుతున్నాయి. రోబో సినిమా తర్వాత ఆ స్థాయి విజయాన్ని రజినీకాంత్ అందుకోలేక పోయాడు. భారీ కమర్షియల్ సక్సెస్ లు లేకున్నా కూడా రజినీకాంత్ పై ఉన్న అభిమానంతో తాజా చిత్రం జైలర్ ను చూసేందుకు లక్షలాది మంది అభిమానులు.. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తెలుగు లో కూడా సాధ్యం అయినంత ఎక్కువ థియేటర్లలో జైలర్ ని విడుదల చేయాలని భావిస్తున్నారు. బ్యూటీ జైలర్ సినిమా గురించి రకరకాలుగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలోనే కథ గురించి ఆసక్తికర చర్చ మొదలైంది. ఈ సినిమాలో రజినీకాంత్ గత చిత్రాల్లో మాదిరిగా కుర్రాడిగానో... మధ్య వయస్కుడిగానో కనిపించడం లేదు. ఒక తాత పాత్రలో రజినీకాంత్ కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ‘విక్రమ్’ సినిమాలో కమల్ హాసన్ తాత పాత్రలో కనిపించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. మరి ఆ సెంటిమెంట్ ను రిపీట్ చేసే ఉద్దేశ్యమో లేదంటే వయసుకు తగ్గ పాత్ర అనుకున్నాడో కానీ జైలర్ సినిమాలో ఆరు ఏళ్ల బాబుకు తాతగా రజినీకాంత్ కనిపించబోతున్నాడు. కథ విషయానికి వస్తే... రజినీకాంత్ ఒక రిటైర్డ్ జైలర్. ఆయన తనయుడు అసిస్టెంట్ కమీషనర్. ఒక కేసు విచారణ సమయంలో రజినీకాంత్ తనయుడు కనిపించకుండా పోతాడు. దాంతో రంగంలోకి దిగిన మాజీ జైలర్ తన కొడుకును ఎలా కాపాడుకుంటాడు... ఆ కేసును ఎలా సాల్వ్ చేస్తాడు అనేది కథ. కొడుకు యొక్క కొడుకు తో ఉండే సన్నివేశాల్లో రజినీకాంత్ తాతగా అలరించబోతున్నట్లుగా తెలుస్తోంది. మొత్తానికి జైలర్ కుర్రాడు లేదా అంకుల్ కాదు.. ఒక తాత అని తమిళ్ మీడియాలో ప్రధానంగా ప్రచారం జరుగుతోంది.

## సెన్సేషనల్ బుకింగ్స్ తో

# “బిజినెస్ మేన్” రీ రిలీజ్.!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటించిన చిత్రాల్లో ఐకానిక్ సెన్సేషనల్ హిట్ చిత్రం “బిజినెస్ మేన్” కూడా ఒకటి. మరి దర్శకుడు పూరి జగన్నాథ్ తో మహేష్ బాబు “పోకిరి” లాంటి ఇండస్ట్రీ హిట్ అనంతరం చేసిన సినిమా ఇది కావడంతో అప్పట్లో ఈ సినిమా రిలీజ్ కి ముందు ఉన్న హైప్ అంతా ఇంతా కాదు. పాన్ ఇండియా సినిమా కాకపోయినప్పటికీ ఆ రేంజ్ లో హైప్ ని ఈ సినిమా అప్పుడు అందుకుని సినీ వర్గాల్లో ట్రైలర్ వచ్చాక నార్త్ మీడియాలో కూడా వైరల్ గా మారింది. ఆ రేంజ్ సెన్సేషన్ ని సెట్ చేసిన మన టాలీవుడ్ పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది కాగా ఈ ఏడాది అయితే మహేష్ బాబు బర్త్ డే కానుకగా గ్రాండ్ రీ రిలీజ్ ని అయితే అభిమానులు ప్లాన్ చేసుకున్నారు.అయితే ఈ చిత్రానికి బుకింగ్ ఓపెన్ చేస్తూనే జస్ట్ నిమిషాల వ్యవధిలో తెలుగు స్టేట్స్ లో ఫిల్ అయిపోతున్నాయి. దీనితో సూర్యా భాయ్ మరోసారి మాస్ ర్యాంపేజ్ చూపించబోతున్నాడు అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో కాజల్ హీరోయిన్ గా నటించగా థమన్ సంగీతం అందించాడు. అలాగే డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

# “పుష్ప 2”..గ్రాండ్ విత్ క్లారిటీ.!




ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర సెన్సేషనల్ హైప్ లో ఉన్న బిగ్గెస్ట్ చిత్రాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న చిత్రం “పుష్ప 2” కూడా ఒకటి. మరి ఈ భారీ చిత్రం షూటింగ్ ఇప్పుడు జరుగుతున్నంత మేరలో కూడా భారీ లెవెల్లో షూటింగ్ జరుపుకుంటుంది. అయితే అసలు సినిమా మొత్తం ఇప్పటివరకు షూటింగ్ ఎంతవరకు జరిగింది అనేది ఇప్పుడు క్లారిటీ వస్తుంది. ఈ సినిమా షూటింగ్ అంతా ఇప్పటివరకు కేవలం 50 శాతం లోపే కంప్లీట్ అయ్యిందట. మెయిన్ గా స్క్రిప్ట్ కంప్లీట్ చేయడానికి ఎక్కువ సమయం తీసుకున్న ఈ చిత్రం షూటింగ్ మాత్రం ఎలాంటి టెన్షన్ లేకుండా నిదానంగా కంప్లీట్ చేస్తున్నారట. దీనితో సినిమా షూటింగ్ ఇంకా సగం కంప్లీట్ అయ్యే దిశగా వెళ్తుంది అని తెలుస్తుంది. ఇక సినిమా రిలీజ్ అయితే వచ్చే ఏడాదిలోనే ఉంటుంది అని కూడా కన్ఫర్మ్ అయ్యింది. దీనితో అయితే మేకర్స్ మాత్రం పుష్ప 2 ని చాలా గ్రాండ్ గా క్లారిటీగా కంప్లీట్ చేస్తున్నారని చెప్పొచ్చు.

# మెగా వారసుడి తో ‘ఆపరేషన్ వాలెంటైన్’





మెగావారసుడు వరుణ్ తేజ్ కథానాయకుడిగా శక్తి ప్రతాప్ సింగ్ హుడా దర్శకత్వంలో పాన్ ఇండియాలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. వరుణ్ నుంచి రాబోతున్న మరో వైవిధ్యమైన చిత్రదమి. దేశ భక్తి నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇందులో వరుణ్ ఎయిర్ ఫోర్స్ అధికారి పాత్రలో కనిపించబోతున్నాడు. ఆయనకు జోడీగా మానుషి చిల్లర్ నటిస్తోంది. ఆమె రాడర్ ఆఫీసర్ పాత్రలో సందడి చేయనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో షర వేగంగా జరుగుతోంది. వరుణ్ సహా ఇతర నటులపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఈసినిమా ఎలాంటి టైటిల్ పెట్టాలన్న అంశంపై మేకర్స్ ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. స్టోరీకి తగ్గట్టు ‘ఆపరేషన్ వాలెంటైన్’ అనే టైటిల్ ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. రకరకాల టైటిల్స్ అనుకున్నప్పటికీ స్టోరీకి ఈ టైటిల్ దగ్గరగా ఉందని..ఇదే టైటిల్ ఫిక్స్ చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మరి వాస్తవం ఏంటి? అన్నది యూనిట్ రివీల్ చేస్తే గానీ క్లారిటీ రాదు. ఈ సినిమా కోసం వరుణ్ లుక్ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఇప్పటికే స్లిమ్ లుక్ లోకి మారిపోయాడు. బాడీలో అదనపు కొవ్వును పూర్తిగా కరిగించి కొత్తగా కనిపిస్తున్నాడు. ఎయిర్ ఫోర్స్ అధికారి లుక్ కోసం ప్రత్యేకమైన డైట్ ..శిక్షణ కూడా తీసుకున్నాడు. ఈ సినిమా నటుడిగా వరుణ్ కి ప్రత్యేకమైన ఇమేజ్ ని తెస్తుందని చెప్పొచ్చు. వైవిధ్యమైన సినిమాలు ఆయనకు కొత్తేం కాదు. ఓవైపు కమర్శియల్ చిత్రాలు చేసినా.. ఇన్నోవేటివ్ ఐడియాల్ని ప్రోత్సహించడంలో వరుణ్ ముందుం టాడు. ఈ రేర్ క్వాలిటీ మెగా ఫ్యామిలీలో మిగతా హీరోలందరి నుంచి వరుణ్ ని వేరు చేస్తుంది. ఈ విషయంలో రామ్ చరణ్ కూడా వరుణ్‌ని ఎంతో మెచ్చుకుంటారు. తమదంతా కమర్శియల్ పంథా అయితే..వరుణ్ డిఫరెంట్ అంటూ ఆకాశానికి ఎత్తేస్తారు. త్వరలో వరుణ్ తేజ్ ‘గాండీవధారి అర్జున’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాకి మంచి హైప్ తీసుకొచ్చాయి.

# క్లీంకార కి అల్లు అర్జున్ ‘క్లీంకార’ గిఫ్ట్



రామ్ చరణ్, ఉపాసనల కూతురు క్లీంకార పుట్టుకతోనే స్టార్ అయ్యింది. ఆమె పుట్టినప్పటి నుండి ప్రతి విషయం కూడా లోకల్ మీడియా నుండి జాతీయ మీడియా వరకు కవర్ చేయడం మనం చూశాం. క్లీంకార గురించి ఏ చిన్న విషయం అయినా కూడా జాతీయ మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతున్న ఈ సమయంలో మరో ఆసక్తికర వార్త ఒకటి మీడియాలో చక్కర్లు కొడుతోంది. గోల్డెన్ స్పూన్ తో పుట్టిన క్లీంకార కు ఎంతో మంది అత్యంత ఖరీదైన బహుమానాలు ఇచ్చారు.. ఇంకా ఇస్తూనే ఉన్నారు. తాజాగా అల్లు అర్జున్ దంపతులు కూడా క్లీంకారకు అరుదైన స్పెషల్ బహుమానంను ఇచ్చారట. ఆ గిఫ్ట్ కి ఉపాసన మరియు రామ్ చరణ్ కూడా సర్ ప్రైజ్ అయ్యారు అంటూ మెగా కాంపౌండ్ నుండి సమాచారం అందుతోంది. క్లీంకార కు అల్లు అర్జున్ దంపతులు నేమ్ ప్లేట్ ను బహుమానంగా ఇవ్వడం జరిగిందట. నేమ్ ప్లేట్ లో ఏముంది అంత గొప్ప అనుకుంటున్నారా.. ఆ నేమ్ ప్లేట్ లో క్లీంకార పేరు ఉంది. అంతే కాకుండా ఆ నేమ్ ప్లేట్ లోని క్లీంకార అక్షరాలను బంగారంతో చేయించడంతో పాటు చుట్టు డైమండ్స్ పొదిగి ఉన్నట్లుగా చూసిన వారు చెబుతున్నారు. మొత్తానికి రామ్ చరణ్ తన స్థాయికి తగ్గట్లుగా.. క్లీంకార హోదాకు తగ్గట్లుగా అద్భుతమైన బహుమానంను ఇచ్చాడు అంటూ మెగా కాంపౌండ్ లో ప్రచారం జరుగుతోంది. క్లీంకారకు ఎంతో మంది ఎన్నో అద్భుతమైన బహుమానాలు ఇచ్చారు. అల్లు అర్జున్ ఇచ్చిన బహుమానం చాలా స్పెషల్ గా నిలుస్తుందట.

# “భోళా శంకర్” కి కూడా ఇంప్రెసివ్ నంబర్స్.!




మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు మెహర్ రమేష్ కాంబినేషన్ లో తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రమే “భోళా శంకర్”. మరి డీసెంట్ బజ్ ఉన్న ఈ చిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. వాల్తేరు వీరయ్య లాంటి గ్రాండ్ సక్సెస్ అనంతరం మెగాస్టార్ నుంచి వస్తున్నా మరో మాస్ డ్రామా కాబట్టి ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొనగా ఇదే హవా ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా యూఎస్ మార్కెట్ లో కూడా కనిపిస్తున్నట్టుగా తెలుస్తుంది.ఇంకా సినిమా రిలీజ్ కి 9 రోజుల మేర గ్యాప్ ఉన్నప్పటికీ ఈ చిత్రంకి యూఎస్ లో ఇంప్రెసివ్ నంబర్స్ ప్రీమియర్స్ కి గాను నమోదు అవుతున్నట్టుగా తెలుస్తుంది. ఈ చిత్రానికి ఆల్రెడీ 50 వేల డాలర్స్ కి పైగా క్రాస్ చేసినట్టుగా తెలుస్తుంది. ఓ రీమేక్ అయినప్పటికీ ఈ నంబర్స్ ఇంత ముందే నమోదు కావడం ఇంప్రెసివ్ అంశం అని చెప్పాలి. మరి రిలీజ్ నాటికి అయితే ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మహతి సాగర్ సంగీతం అందిస్తుండగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989